TGTEL/26/A4985

# ఆదాబ్ సైబరాబాద్

ADAAB CYBERABAD

www.adaabcyberabad.com
epaper.adaabcyberabad.com
adaabcyberabad@gmail.com

ఎడిటర్ : బిల్లాల్‌పూర్‌సారా శివ కుమార్ | సంపుటి : 1 | సంచిక : 30 | గురువారం, 13 ఆగస్టు, 2026 | పేజీలు - 4 | వెల: 5/-

EDITOR : BILLALPURSARA SHIVA KUMAR | VOLUME : 1 | ISSUE: 30 | 13-08-2026 (THURSDAY) | PAGES: 4 | RS : 5/-

### అడ్డదారులతో అంతిమంగా నష్టమే తప్ప లాభం లేదు..

## నేటి యువతకు ప్రధాని మోదీ సూచన

**జీవితంలో అడ్డదారుల వెంట పడవద్దని, అవి అంతిమంగా తీవ్ర నష్టాలకే దారితీస్తాయని ఆయన హెచ్చరించారు.**

**ఢిల్లీ, ఆగస్టు 12 :**ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేటి తరం యువత పలు కీలక సూచనలు చేశారు. జీవితంలో అడ్డదారుల వెంట పడవద్దని, అవి అంతిమంగా తీవ్ర నష్టాలకే దారితీస్తాయని ఆయన హెచ్చ రించారు. అదే సమయంలో సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు, రీల్స్ విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బుధవారం ఢిల్లీ మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవి ంద్ ఆత్మకథ 'ట్రయంఫ్ ఆఫ్ ది ఇండియన్ రిపబ్లిక్ : మై లైఫ్, మై స్ట్రగుల్స్' పుస్తక ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన ప్రసం గించారు.రైల్వే స్టేషన్లలో తరచూ కనిపించే ఒక హెచ్చరికను ప్రధాని ఈ సందర్భంగా గుర్తుచేశారు. "షార్ట్‌కట్ విల్ కట్ యు షార్ట్ (అడ్డదారి మీ



జీవితాన్ని కుదిస్తుంది)" అనే బోర్డు కేవలం రైల్వే ట్రాక్‌లకే కాకుండా నిజ జీవితానికి కూడా వర్తిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు అందుబాటులో ఉన్నప్పటికీ త్వరగా వెళ్లాలనే తొందరలో కొందరు ప్రమా దకరంగా పట్టాలు దాటుతుంటారని, అటువంటి అనాలోచిత నిర్ణయాలు ప్రాణాం తకమని ఆయన హెచ్చరించారు. యువత తప్పుడు మార్గాలను వీడి అర్థవంతమైన జీవన గమనాన్ని ఎంచుకోవాలని ప్రధాని సూచించారు. "మీరు ఆరా ధించే మహనీయుల జీవిత చరిత్రలను తప్పనిసరిగా చదవండి. వాటి ద్వారా స్ఫూర్తి పొంది సరైన మార్గాన్ని కనుగొనవచ్చు" అని ఆయన యువతకు సలహా ఇచ్చారు. ముఖ్యంగా ఆలోచనా విధానాన్ని ప్రభావితం చేసే ఇన్‌ఫ్లుయెన్సర్ల కంటెంట్ పట్ల నిరంతరం జాగ్రత్తగా ఉండాలని

### ఆర్మీ ఉద్యోగాలకు తెలంగాణ

## యువతను సిద్ధం చేస్తాం..

– లెఫ్టినెంట్ జనరల్‌తో సీఎం రేవంత్



**హైదరాబాద్, ఆగస్టు 12:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని భారత ఆర్మీ సదరన్ కమాండ్ జనరల్ ఆఫీసర్ కమాండింగ్-ఇన్-చీఫ్ లెఫ్టినెంట్ జనరల్ సి.రాజేష్ పుష్కర్ మర్యాదపూర్వకంగా కలిశారు. భారత ఆర్మీ చేపట్టే వివిధ నియామకాల్లో తెలంగాణ యువతను ప్రోత్సహించే విధంగా కలిసి పనిచేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఈ సందర్భంగా సీఎం తెలియజేశారు. ఆర్మీ నియామకాల్లో స్థానిక యువతకు భారీ అవకాశాలు కల్పించే లక్ష్యంతో ఆసక్తి చూపుతున్న, అనువైన జిల్లా కేంద్రాల్లో శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. దీనిపై లెఫ్టినెంట్ జనరల్ రాజేష్ పుష్కర్ సానుకూలంగా స్పందించారు. దేశ వ్యాప్తంగా నిర్వహించే వివిధ ఆర్మీ రిక్రూట్మెంట్‌లకు ముందు ఆయా తెలంగాణ జిల్లా కేంద్రాల్లో యువతకు శిక్షణ కేంద్రాల చేశారు.

### మహిళా సంఘాలను ఆర్థిక శక్తిగా తీర్చిదిద్దడమే

## మా ప్రభుత్వ లక్ష్యం

: మంత్రి సీతక్క



**హైదరాబాద్, ఆగస్టు 12 :** మహిళా సంఘాలకు మిల్లింగ్ బాధ్యతలు అప్పగించే సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయంపై మంత్రి సీతక్క హర్షం వ్యక్తం చేశారు. మహిళా సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేసేలా ఈ నిర్ణయం ఉ ందని కొనియాడారు. మహిళా సంఘాల సాధికారతకు సీఎం నిర్ణయం మరో ముందడుగని ప్రశంసించారు. ఈరోజు (గురువారం) సచివాలయంలో మీడియాతో మంత్రి సీతక్క మాట్లాడారు.మహిళా సంఘాలకు మిల్లింగ్‌లో అవకాశం కల్పించినందుకు మహిళల తరుపున మంత్రి సీతక్క కృతజ్ఞతలు తెలిపారు. మహిళా సంఘాల ఆధ్వర్యంలో ధాన్యం నిల్వ కేంద్రాల ఏర్పాటుతో మహిళలకు ఉపాధి, ఆదాయ అవకాశాలు పెరుగుతాయని వెల్లడించారు. మిల్లింగ్, ధాన్యం నిల్వ రంగాల్లో మహిళా సంఘాలకు కొత్త అవకాశాలు లభిస్తాయని చెప్పుకొచ్చారు. మహిళా సంఘాలను ఆర్థిక శక్తిగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఉద్ఘాటించారు. సీఎం నిర్ణయంతో గ్రామీణ మహిళలకు ఉపాధి, ఆదాయ అవకాశాలు

### 'వందల కోట్ల విలువైన భూములు

## ఎలా దక్కించుకోవాలో నేర్పించండి'..

**హైదరాబాద్, ఆగస్టు 12:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరులు భూకుంభకోణాలకు పాల్పడుతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపణలు గుప్పించారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. 'ఇన్నోవేటర్ ఆఫ్ ది సెంచరీ'గా అనుముల కొండల్ రెడ్డిని ప్రకటించాలని ఎద్దేవా చేశారు. నిజమైన స్టార్టప్‌లు ఎదగాలని, నిరుద్యోగ యువతకు ఉ పాధి దక్కాలని తాము కష్టపడి నిర్మిస్తే... సీఎం రేవంత్ రెడ్డి మాత్రం తన కుటుంబ ప్రయోజనాల కోసం 'అనుముల హబ్స్' ఏర్పాటు చేయడంలో బిజీగా ఉన్నారని విమర్శించారు. ఇది ఫ్యామిలీ-రన్.. ఫ్యామిలీ-డ్రైవ్.. జీరో ఇన్నోవేషన్.. జీరో ఎంప్లాయీస్ స్కామ్ అంటూ ఆరోపించారు.



అనుముల సోదరుల్లో ఒకరైతే చాలు.. ఎటువంటి ప్రశ్నలు

లేకుండా వందల కోట్లు విలువైన భూములు దక్కించుకోవచ్చంటూ సెటైర్ విసిరారు.'సున్నా పెట్టు బడితో అనే డిఫెన్స్ కంపెనీ పెట్టి, రాత్రికి రాత్రే కనీసం రూ.200 కోట్ల లాభం ఆర్జించినందుకు 'ఇన్నోవేటర్ ఆఫ్ ది సెంచరీ'గా అనుముల కొండల్ రెడ్డిని ప్రకటించాల్సిందే. శ్రీధర్ బాబు, రేవంత్ రెడ్డి.. తెలంగాణలోని లక్షలాది మంది నిరుద్యోగ యువతకు కూడా ఈ అద్భుతమైన 'బిజినెస్ మోడల్' ఏంటో నేర్పించండి. వందల కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని ఇంత చౌకగా ఎలా పొందాలో శిక్షణ ఇవ్వండి. ఈ మ్యాజిక్ ట్రిక్ కేవ లం అనుముల కుటుంబానికే ఎందుకు పరిమితం కావాలి? తెల ంగాణ యువత మొత్తానికి చేశారు.

## తెలంగాణకు 11.56 లక్షల ఇళ్లు కేటాయించండి..

## కేంద్రమంత్రిని కోరిన మంత్రి పొంగులేటి

**ఢిల్లీ, ఆగస్టు 12 :** ప్రధానమంత్రి ఆవాస్ యోజన--గ్రామీణ్ కింద తెలంగాణ రాష్ట్రానికి సమగ్ర ప్రాతిపదికన ఒకేసారి 11,56,915 ఇళ్లను కేటాయించాలని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈరోజు (బుధవారం) న్యూఢిల్లీలో కేంద్ర వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ను పొంగులేటి కలిసి ఈ మేరకు వినతిపత్రాన్ని అందజేశారు. గతంలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి రాసిన లేఖను ఈ సందర్భంగా పొంగులేటి గుర్తుచేశారు. రాష్ట్రంలో ఇళ్ల కేటాయింపు ప్రక్రియను వేగవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఏడాది క్రితమే సర్వే పూర్తి.. మంజూరులోనే జాప్యంరాష్ట్రవ్యాప్తంగా 'ఆవాస్ ప్లస్--2024' యాప్ ద్వారా అత్యంత పారదర్శకంగా ఇంటింటి సర్వే నిర్వహించామని మంత్రి పొంగులేటి వివరించారు. ఈ సర్వేలో 11.56 లక్షలకు పైగా గ్రామీణ పేద కుటుంబాలు ఇళ్లకు అర్హులుగా తేలాయని తెలిపారు. వీటికి సంబంధించి సూపర్ చెక్, అనర్హుల తొలగింపు



ప్రక్రియలన్నీ ఏడాది క్రితమే పూర్తయినప్పటికీ, కేంద్రం నుంచి లక్ష్యాల ప్రకటనలో జాప్యం జరుగుతోందని పేర్కొన్నారు. తెలంగాణలో గత 12 ఏళ్లుగా పేదలకు ఇళ్ల నిర్మాణం నిలిచిపోయి తీవ్రమైన డిమాండ్ ఉందని తెలిపారు. ఒకేసారి ఈ ఇళ్లన్నింటినీ మంజూరు చేయాలని కోరారు.ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షల ఆర్థిక సాయంకింద ఇచ్చే కేంద్ర వాటా, సాధారణ రాష్ట్ర వాటాతో సంబంధం లేకుండా ప్రతి పేద కుటుంబం ఇల్లు నిర్మించుకునేందుకు రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందించాలని రాష్ట్ర ప్రభుత్వం ఈ చరిత్రాత్మక నిర్ణయం తీసుకుందని మంత్రి పొంగులేటి వెల్లడించారు. ఇందుకు అవసరమైన నిధులను ఇప్పటికే రాష్ట్ర బడ్జెట్‌లో కేటాయించినట్లు స్పష్టం చేశారు. తెల ంగాణ పర్యటనకు రావాల్సిందిగా ఆహ్వానంకేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ను తెలంగాణలో పర్యటించాలని పొం గులేటి సాదరంగా ఆహ్వానించారు. స్వయంగా రాష్ట్రానికి వచ్చి 2.0 కింద ఇళ్ల కేటాయింపును ప్రకటిస్తే, తెలంగాణలోని గ్రామీణ పేదలకు కొండంత అండగా నిలుస్తుందని చెప్పుకొ చ్చారు. అది చరిత్రాత్మక ఘట్టంగా మారుతుందని పేర్కొన్నారు. మంత్రి పొంగులేటి విజ్ఞప్తిపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందిస్తూ తెలంగాణలో పర్యటిం చేందుకు అంగీకరించారు. కేంద్ర మం త్రిని కలిసిన వారిలో ఎంపీలు మల్లు రవి, వేం నరేందర్ రెడ్డి, చామల కిరణ్‌కుమార్ రెడ్డి, సురేశ్ షెట్కార్, రామసహాయం రఘురాం రెడ్డి, గౌతమ్ తదితరులు ఉన్నారు.

### ఆ బ్యారేజీల్లో ఎన్డీఎస్‌ఏ

## సూచనలు పాటించాలి

: సీఎం రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్, ఆగస్టు 12:** గోదావరి జలాలను గరిష్ఠంగా వినియోగించుకోవాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు. ఎల్లంపల్లి, దేవాదుల, సీతారామ ప్రాజెక్టుల నుంచి సాధ్య మైనంత మేర నీటిని ఎత్తిపోయాలని దిశానిర్దేశం చేశారు. ఈరోజు (బుధవారం) ఎంసీ ఆర్‌హెచ్‌ఆర్డీ బోధి పెవిలియన్‌లో నీటిపారుదల శాఖపై సీఎం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక అంశాలపై ముఖ్యమంత్రి మార్గనిర్దేశం చేశారు.మేడిగడ్డతో పాటు సుందిళ్లలోనూ లోపాలు..మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లో ఎన్డీఎస్ఏ సూచనలు పాటించాలని సీఎం ఆదేశించారు. మేడిగడ్డతో పాటు సుందిళ్లలోనూ లోపాలు ఉన్నట్లు గుర్తించామని వెల్లడించారు. దేవాదుల నుంచి 9 పంపులతో ఎత్తిపోతల చేపట్టామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. దేవాదుల, సీతారామ ప్రాజెక్టుల్లో చిన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీఎం ఆదేశించారు. ప్రాజెక్టుల కింద పెండింగ్‌లో ఉన్న పరిహారం, చేయాలని సూచించారు.

## భారత్‌పై వంద శాతం సుంకాలు..

ట్రంప్, మోదీ పరిష్కరించుకుంటారు




**అమెరికా :**రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్న దేశాలపై అమెరికా వంద శాతం సుంకాలు విధించాలనుకుంటున్న సంగతి తెలిసిందే. ఈ సుంకాల సమస్యను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, భారత ప్రధాని నరేంద్ర మోదీ కలిసి పరిష్కరించుకుంటారని వైట్‌హౌస్ వాణిజ్య సలహాదారు పీటర్ నవారో తెలిపారు. ఇరువురు నేతల మధ్య మంచి బంధం ఉందని ఆయన పేర్కొన్నారు రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్న దేశాలపై అమెరికా కఠిన చర్యలకు సిద్ధమవుతోంది. రష్యా చమురును అత్యధికంగా కొనుగోలు చేసే ఐదు దేశాలపై 100 శాతం వరకు సుంకాలు విధించేందుకు అధ్యక్షుడికి అధికారం కల్పించే బిల్లును అమెరికా సెనేట్ ఇటీవల ఆమోదించింది. రష్యా చమురు కొనుగోళ్లు ఉక్రెయిన్ యుద్ధానికి నిధులు సమకూర్చుతున్నాయన్నది అమెరికా వాదన.

## ఏపీ సరికొత్త సంస్కరణలు..

### ఏఐ టెక్నాలజీపై జీఎస్టీ అధికారుల ప్రశంసలు

**అమరావతి, ఆగస్టు 12 :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన పన్నుల శాఖ సంస్కరణలను జీఎస్టీ కౌన్సిల్ సెక్రటేరియట్ అధికారులు ప్రశంసించారు. దేశానికే ఆదర్శంగా ఏపీ ఏఐ ఆధారిత పన్నుల పరిపాలన ఉందని వ్యాఖ్యానించారు. ఏఐ ఆధారిత పన్నుల పరిపాలన దేశవ్యాప్తంగా అమలు చేయాల్సిన నమూనా అని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో జీఎస్టీ కౌన్సిల్ సెక్రటేరియట్ సీనియర్ అధికారులు ఈరోజు (బుధవారం) సమావేశ మయ్యారు. ఏపీసీ టీడీలో ఏఐ ఆధారిత రిటర్నుల పరిశీలన, ఆడిట్, తనిఖీలను అధికారులు పరిశీలించారు. ఏఐ ఆధారిత న్యాయ కేసుల నిర్వ హణ, దర్యాప్తు విధానాలను పరిశీలించారు.ఏఐ డ్యాష్‌బోర్డులు, జీఎస్టీ డేటాతో రియల్‌టైమ్ జీఎస్‌డీపీ విశ్లేషణపై అధికారులు అధ్యయనం



చేశారు. జీఎస్టీ సువిధ కేంద్రాన్ని సందర్శించి పన్ను చెల్లింపుదారులకు అందుతున్న సేవలపై ఆరా తీశారు. ఏఐ ఆధారిత సాంకేతిక ఆవిష్కరణల్లో ఏపీ వాణిజ్య పన్నుల శాఖ పనితీరుపై అధికారులు ప్రశంసల వర్షం కురిపించారు. కేంద్రప్రభుత్వం, ఇతర రాష్ట్రాలు అనుసరించిన నమూనాగా ఏపీ ఏఐ ఆధారిత పన్నుల పరిపాలన ఉందని కొనియాడారు. ఏఐతో పన్నుల ప్రక్రియలు వేగవంతం అవుతాయని వెల్లడించారు.వ్యాపార నిర్వహణ మరింత సులభతరం అవుతుందని చెప్పుకొచ్చారు. రాష్ట్ర ఆదాయం పెంపుతో పాటు దేశ ఆదాయాల పెరుగుదలకు ఏఐ ఆధారిత పన్నుల పరిపాలన దోహదం చేస్తోందని అధికారులు పేర్కొన్నారు. ఏఐ పన్నుల పరిపాలన విస్తరణకు జీఎస్టీఎన్ డేటా, సిస్టమ్ ఇంటిగ్రేషన్‌పై కేంద్ర ప్రభుత్వం సహకారం అందించాలని సీఎం చంద్రబాబు కోరారు. రాష్ట్రంతో డేటా పంచుకునే విధానంలో కేంద్రప్రభుత్వం సహకరించాలని సీఎం చంద్రబాబు విజ్ఞప్తి చేశారు.

## పీఆర్‌సీని వెంటనే ప్రకటించాలి

**– టీపీటీఎఫ్ మేడ్చల్ ప్రధాన కార్యదర్శి బ్రహ్మాచారి డిమాండ్**



**ఆదాబ్ సైబరాబాద్, దుండిగల్:** ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన దశలవారీ పోరాట కార్యక్రమంలో భాగంగా బుధవారం దుండిగల్ మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పోరాట కమిటీ నాయకులు బ్రహ్మాచారి, మదన్‌రెడ్డి తదితరులు తహసీల్దార్‌ను కలిసి వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా బ్రహ్మాచారి మాట్లాడుతూ పీఆర్‌సీని వెంటనే ప్రకటించాలని, పెండింగ్‌లో ఉన్న ఆరు డీఏలను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, కేజీబీవీ కాంట్రాక్ట్ ఉపాధ్యాయులను క్రమబద్ధీకరించాలని, ఎంఆర్‌సీ కార్యాలయాల్లో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ సిబ్బందిని క్రమబద్ధీకరించాలని కోరారు. ఉపాధ్యాయులు, ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీపీటీఎఫ్, యూటీఎఫ్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఓపెన్ నాలా సమస్యకు శాశ్వత పరిష్కారం



**ఆదాబ్ సైబరాబాద్, జవహర్ నగర్ :** జవహర్‌నగర్ డివిజన్ పరిధిలోని సంతోష్‌నగర్, పాపయ్యనగర్ కాలనీల్లో ఓపెన్ నాలా సమస్యపై అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టారు. జోనల్ కమిషనర్ రాధిక గుప్తా, సంచిత్ గంగ్వార్ పర్యటించి నాలా పరిస్థితిని పరిశీలించారు. వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టడంతో పాటు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకుని, నాలా పరిసరాలను పరిశీలించారు. అవసరమైన అభివృద్ధి పనులపై అధికారులతో చర్చించారు. సమస్య పరిష్కారానికి తగిన చర్యలు చేపడతామని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మాట్ల వినయ్, నాయకులు శ్రీను, బుజ్జి, భాస్కర్, అజయ్, సోమేష్, రమణ తదితరులు పాల్గొన్నారు

## భగత్‌సింగ్ త్యాగాలను ఆదర్శంగా తీసుకోవాలి: ఏనుగు సుదర్శన్‌రెడ్డి

**– ప్రతాప్‌సింగారం ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా హర్ ఘర్ తిరంగా**




**ఆదాబ్ సైబరాబాద్, మేడ్చల్:** పోచారం డివిజన్ ప్రతాప్‌సింగారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. బీజేపీ మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఏనుగు సుదర్శన్‌రెడ్డి పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. దేశ ఐక్యత, సమగ్రతను కాపాడటం ప్రతి పౌరుడి బాధ్యత అన్నారు. భగత్‌సింగ్ వంటి అమరవీరుల త్యాగాలను ఆదర్శంగా తీసుకోవాలని, విద్యార్థుల్లో చిన్ననాటి నుంచే దేశభక్తి పెంపొందించాలని సూచించారు. సరిహద్దుల్లో దేశ రక్షణకు కృషి చేస్తున్న జవాన్ల సేవలను స్మరించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హర్ ఘర్ తిరంగా జిల్లా కన్వీనర్ బోడ శ్రీనివాస్, భూషి సంధ్యారెడ్డి, పాఠశాల యాజమాన్యంతో పాటు బీజేపీ కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## హర్ ఘర్ తిరంగా.. ఇంటిపై జాతీయ జెండా



**ఆదాబ్ సైబరాబాద్, మేడ్చల్--మల్కాజిగిరి:** స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి రంగుల శంకర్ నేత తన ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేశారు. కుటుంబ సభ్యులతో కలిసి మువ్వన్నెల జెండాలను చేతబూని దేశభక్తిని చాటారు. ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేసి దేశభక్తి, జాతీయ సమైక్యతను చాటాలని ఆయన పిలుపునిచ్చారు. ఆగస్టు 10 నుంచి 15 వరకు హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు.

## రాక్ బాల్ క్రీడాకారుడు గోపాల్ యాదవ్ ను అభినందించిన టిఆర్ఎస్ అధినేత్రి కల్వకుంట్ల కవిత



**ఆదాబ్ సైబరాబాద్,మేడ్చల్:**ఇటీవల జరిగిన దక్షిణాసియా రాక్‌బాల్ టోర్నమెంట్‌లో భారత జట్టు విజయానికి విశేషంగా కృషి చేసి దేశానికి కీర్తి ప్రతిష్టలు తీసుకొచ్చిన మేడ్చల్ జిల్లా పూడూరు గ్రామానికి చెందిన జాతీయ క్రీడాకారుడు ఇటబోయిన గోపాల్ యాదవ్ బుధవారం గురువారం తెలంగాణ రక్షణ సేన అధినేత్రి కల్వకుంట్ల కవితను వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు గోపాల్ యాదవ్ కు శాలువా కప్పి ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలో భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించి విజయంలో భాగస్వామి కావడం గర్వకారణమని అన్నారు. తెలంగాణ యువత క్రీడల్లో రాణిస్తూ దేశానికి పేరు ప్రతిష్ఠలు తీసుకురావడం ఎంతో ఆనందదాయకమని పేర్కొన్నారు. గోపాల్ యాదవ్ భవిష్యత్తులో మరిన్ని జాతీయ,అంతర్జాతీయ పోటీల్లో విజయాలు సాధించి దేశానికి మరింత కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సేన మహిళా అధ్యక్షురాలు వనజ ,నియోజకవర్గం పార్టీ ఇంచార్జ్ గండికోట కుమార్,గ్రామస్తులు శ్రీపాల్ యాదవ్,కిరణ్, సాయిబాబు,చిత్తారి తదితరులు పాల్గొన్నారు.

## మెరుగు శివకృష్ణ చొరవతో దివ్యాంగుడికి కృత్రిమ కాలు అందజేత

**ఆదాబ్ సైబరాబాద్, గజ్వేల్:** గజ్వేల్‌కు చెందిన సాయిలు ప్రమాదంలో ఎడమ కాలును కోల్పోయి చాలాకాలంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోజువారీ పనులు చేసుకోవడంలో కూడా ఇబ్బందులు పడుతున్న ఆయన పరిస్థితిని తెలుసుకున్న తెలంగాణ వికలాంగుల హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మెరుగు శివకృష్ణ వెంటనే స్పందించారు. సాయిలుకు అవసరమైన సహాయం అందించేందుకు కూకట్‌పల్లిలోని భారత్ వికాస్ పరిషత్ వికలాంగుల పునర్వసతి కేంద్రంను సంప్రదించిన శివకృష్ణ, కృత్రిమ కాలు అందేలా చర్యలు చేపట్టారు. ఆయన చొరవతో సాయిలుకు కృత్రిమ కాలు అందడంతో కొత్త ఆశలు చిగురించాయి. ఇకపై రోజువారీ పనులను మరింత సులభంగా చేసుకునే అవకాశం లభించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా న్యూ శక్తి దివ్యాంగుల సంస్థ అధ్యక్షుడు, సీనియర్ నాయకుడు వేల్పుగొండ వెంకటస్వామి హాజరయ్యారు. శాంతి వికలాంగుల సంఘానికి చెందిన గంటి భ్రమరాంబ, భారత్ వికాస్ ట్రస్ట్ మేనేజర్ నరేంద్ర, సాంకేతిక నిపుణులు రఘు, మధు, స్వామి, మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మెరుగు శివకృష్ణ మాట్లాడుతూ సమాజంలో ఇంకా అనేక మంది దివ్యాంగులు



సహాయం కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. దాతలు ముందుకు వచ్చి పేద కుటుంబాలకు చెందిన దివ్యాంగులకు విద్య, ఉపాధి, వైద్యం, వివాహం వంటి అంశాల్లో ఆర్థిక సహాయం అందించాలని కోరారు. ఈ సేవా కార్యక్రమానికి సహకరించిన భారత్ వికాస్ ట్రస్ట్‌కు దివ్యాంగుల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అవసరంలో ఉన్న ప్రతి దివ్యాంగుడికి అండగా నిలవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని మెరుగు శివకృష్ణ పేర్కొన్నారు.

## జవహర్‌నగర్ డంపింగ్ యార్డును వెంటనే మూసివేయాలి

**– భూగర్భజలాలు కలుషితం, ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం**

**– మాజీ మేయర్ శాంతి కొటేష్‌గౌడ్, మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్ డిమాండ్**



**ఆదాబ్ సైబరాబాద్, జవహర్‌నగర్ :** రాంకీ ఇంటిగ్రేటెడ్ చెత్త డంపింగ్ యార్డు కారణంగా పర్యావరణం, ప్రజల ఆరోగ్యానికి తీవ్ర ముప్పు ఏర్పడుతోందని జవహర్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ దొంతగాని శాంతి కొటేష్‌గౌడ్, మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్ ఆరోపించారు. డంపింగ్ యార్డును వెంటనే మూసివేసి శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. జవహర్‌నగర్ డంపింగ్ యార్డు ఎత్తివేత పోరాట కమిటీ చైర్మన్ షేక్ షావలి, కన్వీనర్ ఉమామహేష్ ఆధ్వర్యంలో బుధవారం ప్రగతినగర్‌లోని నీలం రాంచంద్రయ్య భవన్‌లో మాజీ ప్రజాప్రతినిధుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డంపింగ్ యార్డు సమస్యపై సుదీర్ఘంగా చర్చించారు. చెత్త నుంచి వెలువడే లీచేట్ భూమిలోకి ఇంకడంతో భూగర్భజలాలు కలుషితమవుతున్నాయని, పరిసర ప్రాంతాల్లో దుర్వాసన, గాలి కాలుష్యం పెరిగిందని పలువురు పేర్కొన్నారు. మీథేన్, అమ్మోనియా వంటి వాయువుల ప్రభావంతో పిల్లలు, వృద్ధులు శ్వాసకోశ సమస్యలు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కలుషితమైన భూమి, నీటిని శుద్ధి చేసేందుకు ప్రత్యేక నిధులు కేటాయించాలని, ప్రభావిత గ్రామాల ప్రజలకు ఉచిత వైద్యం, ప్రత్యామ్నాయ తాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. చెత్త నిర్వహణకు వికేంద్రీకృత, పర్యావరణహిత విధానాలను అమలు చేయాలని కోరారు. ప్రజల ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ కోసం పార్టీలకు అతీతంగా పోరాటానికి మద్దతు ఇస్తామని మాజీ ప్రజాప్రతినిధులు స్పష్టం చేశారు. డంపింగ్ యార్డు ఎత్తివేత ఉద్యమాన్ని మరింత ఉధృతం చేసేందుకు ఈ నెల 14న మరోసారి మాజీ కార్పొరేటర్ల సమావేశం నిర్వహించాలని నిర్ణయించారు. కార్యక్రమంలో జవహర్‌నగర్ డంపింగ్ యార్డు ఎత్తివేత పోరాట కమిటీ చైర్మన్ షేక్ షావలి, కన్వీనర్ ఉమామహేష్, మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ ప్రజా సంఘాల నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# పేకాటపై ఎస్పీ స్నేహ మెహ్రా ఉక్కుపాదం..!

**– నారాయణపూర్ శివారులో టాస్క్‌ఫోర్స్ దాడి 8 మంది అరెస్ట్**

**– రూ. 82,770 నగదు, పేక ముక్కలు స్వాధీనం**

**ఆదాబ్ సైబరాబాద్, వికారాబాద్ జిల్లా:** జిల్లాలో పేకాట, జూదం వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు అడ్డుకట్ట వేసేందుకు వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఆదేశాలతో పోలీసులు విస్తృతంగా నిఘా కొనసాగిస్తున్నారు. ఎస్పీ ఆదేశాల మేరకు టాస్క్‌ఫోర్స్ బృందం కరణ్‌కోట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నారాయణపూర్ గ్రామ శివారులో పేకాట స్థావరంపై దాడి చేసి 8 మందిని అరెస్ట్ చేసింది. టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ అన్వర్ పాషా ఆధ్వర్యంలో నమ్మదగిన సమాచారంతో నిర్వహించిన ఈ దాడిలో



రూ. 82,770 నగదు, పేక ముక్కలు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన వారిని తదుపరి చట్టపరమైన చర్యల కోసం కరణ్‌కోట్ పోలీస్ స్టేషన్‌కు అప్పగించారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ అన్వర్ పాషా మాట్లాడుతూ.. జిల్లాలో పేకాట, జూదం, ఇతర చట్టవిరుద్ధ కార్యకలాపాలపై నిరంతరం నిఘా కొనసాగుతుందని తెలిపారు. ఇలాంటి కార్యకలాపాలకు పాల్పడితే కఠినమైన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. పేకాటకు పాల్పడిన వారిపై కరణ్‌కోట్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి తదుపరి దర్యాప్తు, చట్టపరమైన చర్యలు చేపడుతున్నారు.

**– టాస్క్‌ఫోర్స్‌కు ఎస్పీ అభినందనలు**

పేకాట స్థావరంపై సమర్థవంతంగా దాడి చేసి 8 మందిని అదుపులోకి తీసుకోవడంతో పాటు నగదు, పేక ముక్కలను స్వాధీనం చేసుకున్న టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ అన్వర్ పాషా, బృంద సభ్యులను ఎస్పీ స్నేహ మెహ్రా ప్రత్యేకంగా అభినందించారు. జిల్లాలో చట్టవిరుద్ధ కార్యకలాపాల నియంత్రణకు ఇదే తరహా చర్యలను మరింత ముమ్మరం చేయాలని సూచించారు.

## ఉప సర్పంచుల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడిగా సిలారి రామేశ్వర్

**– ఉప సర్పంచుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా: రామేశ్వర్**

**ఆదాబ్ సైబరాబాద్, వికారాబాద్ జిల్లా:** ఉప సర్పంచుల సంఘం వికారాబాద్ జిల్లా గౌరవ అధ్యక్షులుగా వికారాబాద్ మండలం ఎర్రవల్లి గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ సిలారి రామేశ్వర్ నియమితులయ్యారు. ఈ మేరకు ఉప సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎస్. గోపాల్ వికారాబాద్‌లో రామేశ్వర్‌కు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఉప సర్పంచుల సంఘం గౌరవ అధ్యక్షులు సిలారి రామేశ్వర్ మాట్లాడుతూ.. జిల్లాలోని ఉప సర్పంచులు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర



సంఘం దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఉప సర్పంచుల హక్కులు, సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా పనిచేస్తామని పేర్కొన్నారు. తనపై నమ్మకంతో జిల్లా గౌరవ అధ్యక్షుడిగా నియమించిన రాష్ట్ర అధ్యక్షులు ఎస్. గోపాల్‌కు రామేశ్వర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా వికారాబాద్ మండల ముఖ్య సలహాదారుగా అత్వెల్లి గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ సత్తయ్యను నియమించారు. ఇద్దరికీ పలువురు ఉప సర్పంచులు, నాయకులు అభినందనలు తెలిపారు.

## కూకట్‌పల్లి డీసీపీ రితిరాజ్‌ను కలిసిన టిడబ్ల్యుజెఎఫ్ నాయకులు

**– నూతన కార్యవర్గ సభ్యులను అభినందించిన డీసీపీ**

**ఆదాబ్ సైబరాబాద్, కూకట్‌పల్లి :** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యుజెఎఫ్) మేడ్చల్ జిల్లా అధ్యక్షులు కట్టెల మల్లేశం, జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్, కూకట్‌పల్లి అధ్యక్షులు ఎర్ర యాకయ్య తదితరులు కూకట్‌పల్లి జోన్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (డీసీపీ) రితిరాజ్‌ను బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన టిడబ్ల్యుజెఎఫ్ కూకట్‌పల్లి కార్యవర్గ సభ్యులను డీసీపీ అభినందించారు.

ఈ సందర్భంగా డీసీపీ రితిరాజ్ మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణే లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు. ఫ్రెండ్లీ పోలీసింగ్‌ను అమలు చేస్తూనే చట్టాన్ని ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. నిషేధిత గుట్కా, గంజాయి విక్రయాలను అరికట్టేందుకు చర్యలు తీసుకుంటామని, మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించే వారితో పాటు ఈవ్‌టీజింగ్‌కు పాల్పడే వారిపై కఠినంగా వ్యవహరిస్తామని చెప్పారు.

ఆపద సమయంలో ప్రజలు వెంటనే డయల్ 112కు ఫోన్ చేసి పోలీసుల సహాయం పొందాలని సూచించారు. ఏదైనా సమస్య ఎదురైనప్పుడు ఆలస్యం చేయకుండా పోలీసులకు సమాచారం అందించాలని డీసీపీ రితిరాజ్ ప్రజలకు సూచించారు.

ఈ సందర్భంగా టిడబ్ల్యుజెఎఫ్ కూకట్‌పల్లి అధ్యక్షులు ఎర్ర యాకయ్య మాట్లాడుతూ డీసీపీ రితిరాజ్ తెలంగాణ పోలీస్ శాఖలో సమర్థవంతంగా విధులు నిర్వహిస్తున్న అధికారిణిగా గుర్తింపు పొందారని అన్నారు. బీహార్‌లోని పాట్నాలో పెరిగిన రితిరాజ్ ఢిల్లీలోని నేషనల్ లా యూనివర్సిటీ నుంచి న్యాయశాస్త్రంలో పట్టా పొందారని తెలిపారు. 2018 బ్యాచ్‌కు




చెందిన ఐపీఎస్ అధికారిణిగా తెలంగాణ కేడర్‌కు ఎంపికయ్యారని పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని నేషనల్ పోలీస్ అకాడమీలో శిక్షణ పూర్తి చేసిన అనంతరం ఆమె పలు కీలక బాధ్యతలు నిర్వహించారని తెలిపారు. జోగులాంబ గద్వాల జిల్లా ఎస్పీగా పనిచేసిన సమయంలో ఎన్నికల సందర్భంగా శాంతి భద్రతల పరిరక్షణలో కీలక పాత్ర పోషించారని, పోలీసు సంక్షేమ కార్యక్రమాల్లోనూ చురుకుగా పాల్గొన్నారని ఎర్ర యాకయ్య పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యుజెఎఫ్ కూకట్‌పల్లి ప్రధాన కార్యదర్శి నాగుల అంజిబాబు, ఉపాధ్యక్షులు బొమ్మ గోపి, కోశాధికారి మహమ్మద్ షబ్బీర్, కార్యవర్గ సభ్యులు శ్యాంసుందర్, నవీన్ కుమార్, సైదులు, నాగరాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రుద్ర నిర్మాణ సంస్థ ప్రాజెక్టులపై విచారణ జరపాలి

**– కొనుగోలుదారులు నష్టపోకుండా తక్షణ చర్యలు తీసుకోవాలి: ఆకుల సతీష్**



ఆదాబ్ సైబరాబాద్, దుండిగల్ : దుండిగల్ మండలంలోని డొమ్మర పోచంపల్లి, బౌరంపేట ప్రాంతాల్లో రుద్ర కన్స్ట్రక్షన్స్, రుద్ర అశోక, జేఎస్ఎస్ కన్స్ట్రక్షన్స్ పేర్లతో కొనసాగుతున్న ప్రాజెక్టులపై సమగ్ర విచారణ జరపాలని ఆకుల సతీష్ డిమాండ్ చేశారు. ప్రభుత్వ భూములు, మున్సిపల్ అమెనిటీ భూములు, చెరువు శిఖం భూముల వినియోగం, నిర్మాణ అనుమతులు, డ్రైనేజీ మళ్లింపు తదితర అంశాలపై దుండిగల్ ఎమ్మార్వో/ తహసీల్దార్, డిప్యూటీ కమిషనర్‌కు ఆధారాలతో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.డొమ్మర పోచంపల్లిలోని రుద్ర రాయల్ విలేజ్–2కు సంబంధించి సర్వే నంబర్లు 294/పి, 295/పి, 296/పి, 620/పిలోని ప్రాజెక్టు, అప్రోచ్ రోడ్డు, ఎంట్రన్స్ గేట్, ఆర్చ్ నిర్మాణాలు మున్సిపాలిటీకి గిఫ్ట్ చేసిన అమెనిటీ భూముల్లో ఉన్నాయా లేదా అనే విషయాన్ని అధికారులు భౌతిక సర్వే ద్వారా నిర్ధా రించాలని కోరారు. సర్వే నంబర్లు 615 నుంచి 621 వరకు ఉన్న అమెనిటీ భూములకు సంబంధించి గిఫ్ట్ డీడ్ డాక్యుమెంట్ నెంబర్. 3200/2022–నా=నా1521 ఆధారంగా విచారణ జరపాలని అన్నారు.మున్సిపల్ భూమిని ఆక్రమించి అప్రోచ్ రోడ్డుగా వినియోగించారా, అనుమతులు లేకుండా ఆర్చ్ నిర్మించారా అనే అంశాలపై చర్యలు తీసుకోవాలని, సర్వే నంబర్ 291లోని ప్రభుత్వ భూమి, శేరోశికం భూముల వర్గీకరణ, వినియోగాన్ని కూడా అధికారులు పరిశీలించాలని డిమాండ్ చేశారు.గంగాదేవుని చెరువులోకి డ్రైనేజీ, మురుగు నీటిని మళ్లిస్తున్నారనే ఆరోపణలపై ఇరిగేషన్ శాఖతో సాంకేతిక విచారణ చేపట్టాలని కోరారు.బౌరంపేటలోని సర్వే నంబర్లు 146, 147లో రుద్ర, జేఎస్ఎస్, అశోక కన్స్ట్రక్షన్స్ పేర్లతో జరుగుతున్న నిర్మాణాల్లో సర్వే నంబర్ 166/1కు సంబంధించిన ప్రభుత్వ భూమి వినియోగం, రోడ్లు, కాంపౌండ్ వాల్స్, షెడ్లు, విల్లా నిర్మాణాలు, అనుమతులపై సమగ్ర విచారణ జరపాలని సతీష్ కోరారు.అనుమతులు లేకుండా రెండంతస్తుల నిర్మాణాలు జరుగుతున్నాయా, ఉంటే రెవెన్యూ, మున్సిపల్ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదనే విషయాన్ని కూడా తేల్చాలని అన్నారు. గతంలో ప్రాజెక్టు రోడ్డు, అనుమతులు లేని నిర్మాణాలపై వివాదాలు ఉన్నప్పటికీ అధికారులు చర్యలు తీసుకోకపోవడంపై కూడా విచారణ జరపాలని డిమాండ్ చేశారు.రెండు ప్రాజెక్టులపై రెవెన్యూ, జీహెచ్ఎంసి/మున్సిపల్, ఇరిగేషన్, హెచ్ ఎండిఏ, రేరా శాఖలతో సంయుక్త సర్వే నిర్వహించాలని ఆకుల సతీష్ కోరారు. భూముల యాజమాన్యం, వర్గీకరణ, హద్దులు, ఆక్రమణలు, నిర్మాణ అనుమతులు, మంజూరైన ప్లాన్లు, చెరువు ఎఫ్టిఎల్, శిఖం పరిధిని పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు."ఆరోపణలు వాస్తవమా కాదా అనేది విచారణలో తేలాలి. అప్పటివరకు వివాదాస్పద భూముల్లో మరింత నిర్మాణం జరగకుండా, భవిష్యత్తులో విల్లా కొనుగోలుదారులు నష్టపోకుండా అధికారులు తక్షణ నివారణ చర్యలు తీసుకోవాలి" అని ఆకుల సతీష్ అన్నారు.
ఉల్లంఘనలు నిర్ధారణ అయితే చట్టప్రకారం చర్యలు తీసుకుని ప్రభుత్వ, మున్సిపల్, చెరువు భూములను రక్షించాలని, విచారణ నివేదికను ఫిర్యాదుదారులకు అందించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అరుణ్ రావు, ఈశ్వర్ రెడ్డి, ఎల్లస్వామి తదితరులు పాల్గొన్నారు.

# యువత జ్ఞానం, ఏకాగ్రత, నైతికతతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

**– అంతర్జాతీయ యువజన దినోత్సవంలో ఆచార్య చివుకుల ఉష**




ఆదాబ్ సైబరాబాద్, శేరిలింగంపల్లి : యువత జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలంటే జ్ఞానం, ఏకాగ్రత, నైతిక విలువలు ఎంతో అవసరమని ఆచార్య చివుకుల ఉష అన్నారు. అంతర్జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకుని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బీహెచ్ఈఎల్‌లోని శేరిలింగంపల్లి జూనియర్ కళాశాలలో బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ జి. రవీందర్ అధ్యక్షత వహించారు.ముఖ్య అతిథిగా హెల్త్ ఫిజియాలజీ విభాగానికి చెందిన ఆచార్య చివుకుల ఉష పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఐక్యరాజ్యసమితి 2000 సంవత్సరం నుంచి ప్రతి ఏటా ఆగస్టు 12న అంతర్జాతీయ యువజన దినోత్సవాన్ని నిర్వహిస్తోందని తెలిపారు. యువతకు సంబంధించిన సమస్యలు, విద్య, ఉపాధి, శిక్షణతో పాటు రాజకీయ, సాంస్కృతిక, సామాజిక, ఆర్థిక రంగాల్లో యువత ప్రాధాన్యతను తెలియజేయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు.యువశక్తిపైనే ఏ దేశ ప్రగతి ఆధారపడి ఉంటుందని ఆచార్య ఉష పేర్కొన్నారు. యువత ఆలోచనల్లో వేగం, పనిలో చురుకుదనం, సాధించాలనే పట్టుదల ఉంటాయని, వాటిని సరైన మార్గంలో వినియోగిస్తే ఎన్నో విజయాలు సాధించవచ్చన్నారు. యువత బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ కుటుంబం, సమాజం, దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు.ప్రస్తుతం శాస్త్ర, సాంకేతిక రంగాల్లో వస్తున్న నూతన ఆవిష్కరణలను యువత అందిపుచ్చుకోవాలని అన్నారు. విద్య, ఉపాధి రంగాల్లో పురోగతి సాధించేందుకు ఏకాగ్రత, పట్టుదల, నిరంతర కృషి అవసరమని తెలిపారు. కొందరు యువత మద్యపానం, ధూమపానం, మాదకద్రవ్యాలకు అలవాటు పడటంతో పాటు సోషల్ మీడియా, ఇంటర్నెట్‌లో విలువైన సమయాన్ని వృథా చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.భారత్‌తో పాటు చైనా, నైజీరియా, ఇండోనేషియా, పాకిస్థాన్ వంటి దేశాల్లో యువ జనాభా అధికంగా ఉందని తెలిపారు. భారతదేశం అభివృద్ధి చెందిన దేశాల సరసన నిలవాలంటే యువశక్తిని సరైన దిశలో వినియోగించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. యువత అన్ని ఉపాధి రంగాల్లో పోటీ పడుతూ నూతన సాంకేతికతను అందిపుచ్చుకుని అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.యువత విలువలతో కూడిన నాణ్యమైన విద్యను అభ్యసించడంతో పాటు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని ఆచార్య ఉష అన్నారు. శారీరక, మానసిక ఆరోగ్యానికి యోగా, ధ్యానం, ఆధ్యాత్మికతను అలవరచుకోవాలని, పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. యువత సర్వతోముఖాభివృద్ధి సాధించి దేశ ప్రతిష్ఠను ఇనుమడింపజేయడానికి తల్లిదండ్రులు, అధ్యాపకులు, పౌర సమాజం, ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. అనంతరం విద్యార్థినీ, విద్యార్థులతో చెడు అలవాట్లకు దూరంగా ఉంటామని, జాతీయ సమైక్యత, సమగ్రతను కాపాడుతూ దేశ అభివృద్ధిలో భాగస్వాములవుతామని ప్రతిజ్ఞ చేయించారు. 15 నుంచి 35 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్నవారిని యువతగా పరిగణిస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు మధుసూధనరావు, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పాలం శ్రీను, జనార్దన్, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్, సేల్స్ ప్రమోషన్ ఉద్యోగుల సమస్యలపై హైదరాబాద్‌లో ధర్నా విజయవంతం




ఆదాబ్ సైబరాబాద్, ఖమ్మం/హైదరాబాద్ :మెడికల్, సేల్స్ ప్రమోషన్ ఉద్యోగుల హక్కులు, ఉద్యోగ భద్రత, సంక్షేమం కోసం తెలంగాణ మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేటివ్స్ యూనియన్ (టీ.ఎం.ఎస్.ఆర్.యు) ఆధ్వర్యంలో బుధవారం హైదరాబాద్‌లో నిర్వహించిన ధర్నా విజయవంతమైంది. ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం, సంబంధిత అధికారులు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ పెద్ద సంఖ్యలో ఉద్యోగులు ధర్నాలో పాల్గొన్నారు.
మెడికల్, సేల్స్ ప్రమోషన్ ఉద్యోగులకు గతంలో 1976 సేల్స్ ప్రమోషన్ ఎంప్లాయీస్ (కండిషన్స్ ఆఫ్ సర్వీస్) చట్టం (ఎస్.పి.ఈ యాక్ట్) ద్వారా లభించిన హక్కులు, రక్షణలను కొనసాగించాలని యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. ప్రస్తుతం ఉద్యోగులపై పెరుగుతున్న పని ఒత్తిడి, ఉద్యోగాల కోతలు, ఫిక్స్‌డ్ టర్మ్ ఎంప్లాయ్‌మెంట్ (ఎఫ్.టి.ఈ) పేరుతో నియామకాలు, అప్రైజల్ విధానాలు తదితర అంశాలు ఉద్యో గులపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని వారు పేర్కొన్నారు.
కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న కొత్త కార్మిక చట్టాల నేపథ్యంలో మెడికల్, సేల్స్ ప్రమోషన్ ఉద్యోగులకు ఉన్న ప్రత్యేక హక్కులు, రక్షణలు దెబ్బతినకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఉద్యోగుల సమస్యలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే స్పందించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

**– ధర్నాలో ప్రధానంగా ఈ డిమాండ్లను వినిపించారు**

1)సేల్స్ ప్రమోషన్ ఉద్యోగుల హక్కులను పూర్తిగా రక్షించడంతో పాటు 1976 ఎస్.పి.ఈ చట్టం ద్వారా లభించిన హక్కులు, రక్షణలను కొనసాగించాలి. 2)సేల్స్ ప్రమోషన్ ఉద్యోగుల కోసం ప్రత్యేక రక్షణాత్మక విధానాలను రూపొందించాలి.
3)ఫిక్స్‌డ్ టర్మ్ ఎంప్లాయ్‌మెంట్ (ఎఫ్.టి.ఈ) విధానాన్ని సేల్స్ ప్రమోషన్ ఉద్యోగులకు వర్తింపజేయకూడదు.
4)ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెడికల్ రిప్రజెంటేటివ్స్ ప్రవేశంపై ఉన్న ఆంక్షలను తొలగించి, వారి వృత్తిపరమైన విధులకు అనుకూల వాతావరణం కల్పించాలి.
ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ, ఉద్యోగుల హక్కులను కాపాడేందుకు ఐక్యంగా పోరాడుతామని, సమస్యలు పరిష్కారం అయ్యే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు.ఎఫ్.ఎం.ఆర్.ఏ.ఐ–టీ.ఎం.ఎస్. ఆర్.యు ఆధ్వర్యంలో చేపట్టిన ఈ ధర్నా ఉద్యోగుల ఐక్యతను చాటిందని తెలిపారు.తెలంగాణ మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేటివ్స్ యూనియన్ (టీ.ఎం.ఎస్.ఆర్.యు) ఆధ్వర్యంలో జరిగిన, ఈ ధర్నా కార్యక్రమంలో
తెలంగాణ మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేటివ్స్ యూనియన్ (టీ.ఎం.ఎస్.ఆర్.యు) ఖమ్మం సబ్‌యూనిట్ అధ్యక్షులు సంపత్ పేరాల, కార్యదర్శి యాసిన్, రాష్ట్ర నాయకులు రాజేష్, కోశాధికారి శ్రీహరి తో పాటు యూనియన్ సభ్యులు మరో 60 మంది వివిధ కంపెనీల మెడికల్ రిప్రజెంటేటివ్స్ పాల్గొనగా, కొన్ని కార్మిక సంఘాలు, ఉద్యోగులు
ఈ ధర్నాకు మద్దతు తెలిపారు.

# పది ఏళ్లుగా చాయ్‌అమ్ముతూ,ప్రభుత్వ సాయం కోసం ఎదురుచూపు

**– చాయ్ బండిపైనే కుటుంబ జీవనం ఇద్దరు పిల్లల చదువుల బాధ్యత.**
**– ఆర్థికంగా వెనుకబడిన వీరబాబుకు సంక్షేమ పథకం ద్వారా అండగా నిలవాలని విజ్ఞప్తి.**



ఆదాబ్ హైదరాబాద్,ఖమ్మం :పూట గడవడానికి ఏ పని చేయడానికైనా సిద్ధమేనని, తన పిల్లల భవిష్యత్తు కోసం నిరంతరం కష్టపడటమే తన లక్ష్యమని చెబుతున్నాడు ఓ సాధారణ చాయ్ వ్యాపారి. గత పదేళ్లుగా చాయ్ విక్రయిస్తూ, వచ్చే స్వల్ప ఆదాయంతో కుటుంబాన్ని పోషించడంతో పాటు ఇద్దరు పిల్లల చదువుల బాధ్యతను మోస్తున్న వీరబాబు.. ప్రస్తుతం ప్రభుత్వ సహాయం కోసం ఎదురుచూస్తున్నాడు.
ఖమ్మం మండలం ఎం.వెంకటయ్యపాలెం బీ.సీ కాలనీకి చెందిన వీరబాబు సుమారు పదేళ్లుగా సుబ్బయ్య హాస్పిటల్ సమీపంలో చాయ్ తయారు చేసి విక్రయిస్తున్నాడు. ప్రతిరోజూ ఉదయం చాయ్ సిద్ధం చేసుకుని ఖమ్మం నగరంలోని వివిధ ఆసుపత్రులు, కిరాణా దుకాణాలు, బట్టల షాపుల వద్దకు వెళ్లి కస్టమర్లకు చాయ్ అందిస్తూ, జీవనం సాగిస్తున్నాడు.చాయ్ విక్రయాల ద్వారా వచ్చే పరిమిత ఆదాయంతోనే ఇంటి ఖర్చులు, పిల్లల చదువులు, ఇతర నిత్యావసరాలను నెట్టుకొస్తున్నాడు. రోజు రోజుకూ పెరుగుతున్న ఖర్చులతో ఆదాయం కుటుంబ అవసరాలకు సరిపోకపోయినా పిల్లల చదువులు మధ్యలో ఆగిపోకూడదనే ఉద్దేశంతో వీరబాబు శ్రమిస్తున్నాడు."రోజంతా కష్టపడినా వచ్చే ఆదాయం చాలా తక్కువ. అయినా నా పిల్లలను బాగా చదివించాలన్నదే నా కోరిక. ప్రభుత్వం పేదల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలలో నాకు వర్తించే పథకం ద్వారా సహాయం అందిస్తే కుటుంబాన్ని మరింత మెరుగ్గా పోషించుకోగలను" అని వీరబాబు తన ఆవేదన వ్యక్తం చేశాడు.
తన ఆర్థిక పరిస్థితిని అధికారులు, ప్రజాప్రతినిధులు పరిశీలించి, అర్హత మేరకు ప్రభుత్వ సంక్షేమ పథకం ద్వారా ఆర్థిక సహాయం లేదా ఉపాధికి అవసరమైన తోడ్పాటు అందించాలని టీజీ 24 న్యూస్ ప్రతినిధి ద్వారా ప్రభుత్వాన్ని వీరబాబు కోరాడు.
కష్టపడి జీవనం సాగిస్తున్న నిరుపేద కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలిచి, వీరబాబు కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించడంతో పాటు పిల్లల చదువులకు తోడ్పాటు అందించాలని స్థానికులు కోరుతున్నారు.

# ఎల్లంపేటలో వివాహానికి ఆర్థిక సహాయం చేసిన కౌన్సిలర్ అర్చన శ్రీనివాస్



ఆదాబ్ సైబరాబాద్,మేడ్చల్:ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని 24వ వార్డులో పోచయ్య--సద్గుణ దంపతుల కుమార్తె వివాహం సందర్భంగా 24వ వార్డు కౌన్సిలర్ అర్చన శ్రీనివాస్ ఆర్థిక సహాయం అంది ంచారు. వివాహ కార్యక్రమానికి తన వంతు సహాయంగా 10,000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నూతన వధూవరులకు
శుభాకాంక్షలు తెలియజేశారు

# దేశభక్తిని చాటేలా హర్ ఘర్ తిరంగా



ఆదాబ్ సైబరాబాద్, మల్కాజిగిరి: ప్రధాని నరేంద్ర మోదీ, తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్‌రావు పిలుపు మేరకు వంపుగూడ నివాసి, బీజేపీ నాయకుడు నిశాంత్ వంపుగూడలోని తన ఇంటిపై హర్ ఘర్ తిరంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులతో కలిసి జాతీయ జెండాను ప్రదర్శించారు. ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి దేశభక్తిని చాటాలని నిశాంత్ పిలుపునిచ్చారు. జాతీయ ఐక్యత, సమగ్రతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు.

# బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధిగా రంగుల శంకర్



ఆదాబ్ సైబరాబాద్, మల్కాజిగిరి: భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధిగా రంగుల శంకర్ నేతను రెండోసారి నియమించారు. ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు గంధమల్ల ఆనంద్ గౌడ్ ఈ మేరకు నియామక ఉత్తర్వులు జారీ చేశారు.తన నియామకానికి సహకరించిన తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావు, మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, మేడ్చల్ రూరల్ జిల్లా బీజేపీ

# చలో ఏటూరునాగారం ఐటీడీఏ ముట్టడి





**– ఆదివాసీ హక్కుల కోసం ఆగస్టు 17న ఏటూరునాగారంలో ఉద్యమ గర్జన**
**– కొమరం భీమ్ వైజంక్షన్ నుంచి ఐటీడీఏ వరకు భారీ ర్యాలీ**

తాడ్వాయి డిడి9 వార్త:ఆదివాసీల హక్కులను హరించే విధానాలకు, ఏజెన్సీ ప్రాంతంలో కొనసాగుతున్న సమస్యలకు ముగింపు పలికేలా ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 17న ఏటూరునాగారంలో తుడుందెబ్బ ఆధ్వర్యంలో నిర్వహించనున్న చలో ఏటూరునాగారం ఐటీడీఏ ముట్టడి కార్యక్ర మాన్ని చారిత్రాత్మకంగా విజయవంతం చేయా లని తుడుందెబ్బ నాయకులు పిలుపునిచ్చారు. రాష్ట్ర కమిటీ అధ్యక్షులు గొండెం గణేష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కబ్బాక శ్రావణ్ ఆదేశాల మేరకు కన్నాయిగూడెం మండలంలోని గ్రామ గ్రామాన తుడుందెబ్బ నాయకులు విస్తృత ప్రచా రం నిర్వహిస్తున్నారు. వాల్ పోస్టర్లు, కరపత్రాల ద్వారా ప్రజలను చైతన్యపరుస్తూ, ప్రతి గ్రామం నుంచి పెద్ద సంఖ్యలో ఆదివాసీలు ఏటూరు నాగారానికి తరలిరావాలని కోరుతున్నారు. ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న ఆదివాసీల సమస్యలను ప్రభుత్వం ఇకపై కూడా నిర్లక్ష్యం చేయ ం రాదని నాయకులు స్పష్టం చేశారు. భూమి హ క్కులు, చట్టపరమైన రక్షణ, ఉ ద్యోగాలు, కుల ధ్రువీకరణ పత్రాలు, పోడు భూముల పట్టాలు, ఏజెన్సీ హక్కుల పరిరక్షణ వంటి అంశాలపై ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు
ప్రధాన డిమాండ్లు
జీవో నంబర్ 3ను పునరుద్ధరించాలి.
1/70 చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి.
ఆదివాసులు సాగు చేస్తున్న పోడు భూములకు పట్టాలు మంజూరు చేయాలి.
ఛత్తీస్‌గఢ్ నుంచి వలస వచ్చిన ఆదివాసీ గిరిజనులు సాగు చేస్తున్న భూములకు హక్కు పత్రాలు, పట్టాలు ఇవ్వాలి.
అర్హులైన ఆదివాసీలకు కుల ధ్రువీకరణ పత్రాలు వెంటనే జారీ చేయాలి.
లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలనే డిమాండ్‌పై ప్రభుత్వం చర్యలు చేపట్టాలి.
ఏజెన్సీ ప్రాంతంలోని ఆదివాసీల దీర్ఘకాలిక సమస్యలన్నింటికీ శాశ్వత పరిష్కారం చూపాలి.
ఆగస్టు 17న కొమరం భీమ్ వై జంక్షన్ వద్ద ఆదివాసీలు భారీగా సమీకరై అక్కడి నుంచి ఏటూరునాగారం ఐటీడీఏ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించనున్నారు. అనంతరం ఐటీడీఏ కార్యాలయం వద్ద ముట్టడి కార్యక్రమం నిర్వహించి, ఆదివాసీల ప్రధాన సమస్యలు, డిమాండ్లతో కూడిన మెమోరాండాన్ని ఐటీడీఏ పీవోకు సమర్పించనున్నారు. ఈ కార్యక్రమం ద్వారా ఏజెన్సీ ప్రాంతంలోని ఆదివాసీల సమస్యలను ప్రభుత్వం దృష్టికి బలంగా తీసుకెళ్లడంతో పాటు, సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయనున్నట్లు నాయకులు తెలిపారు."ప్రతి గ్రామం నుంచి ఒక్కొక్కరు కాదు.. ప్రతి కుటుంబం నుంచి ఒకరు రావాలి. ప్రతి ఆదివాసీ గొంతు ఏటూరునాగారంలో వినిపించాలి. హక్కుల కోసం ఐక్యంగా కదలాలి" అని తుడుందెబ్బ నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కన్నాయిగూడెం మండల అధ్యక్షుడు ఆలం రాంబాబు, జిల్లా కార్యదర్శి పొడెం నర్సింగరావు, మండల కార్యదర్శి కోరగట్ల నాగేష్, ఏటూరునాగారం మండల అధ్యక్షుడు తాటి నీలాద్రి, ఉపాధ్యక్షులు కోరం

# ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్ మృతి

**మల్కాజ్‌గిరి :** మల్కాజ్‌గిరి కమిషనరేట్ పరిధిలోని ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్ ఆత్మహత్య ఘటన కలకలం రేపింది. 2024 బ్యాచ్‌కు చెందిన కానిస్టేబుల్ సాయికుమార్ రాత్రి విధుల్లో ఉండి ఠాణాలోని బాత్?రూంలో తెల్లవారుజామున ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కానిస్టేబుల్ ఆత్మహత్యకు గల కారణాలపై పోలీసు ఉన్నతాధికారులు విచారణకు ఆదేశించారు. పోస్టుమార్టం కోసం మృతదేహాన్ని ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. హస్పిటల్‌కు తీసుకెళ్లే సరికే : తెల్లవారు జామున 2.30 గంటలకు ఘటన జరిగినట్లు తోటి సిబ్బంది చెబుతున్నారు. ఆత్మహత్యకు పాల్పడ్డాడనే విషయాన్ని తెలుసుకున్న వెంటనే తోటి పోలీసు సిబ్బంది అతనిని ముందుగా కామినేని ఆస్పత్రికి తరలించారు. దీంతో పరీక్షించిన వైద్యులు అప్పటికే సాయికుమార్ మృతిచెందినట్లు నిర్ధారించారు. తమకు మృతదేహాన్ని చూపించకుండానే పోస్టుమార్టం కోసం ఎందుకు తరలించారని సాయికుమార్ కుటుంబ సభ్యులు పోలీస్‌స్టేషన్ ముందు ఆందోళనకు దిగారు. ఎల్బీనగర్ పోలీసుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎల్బీనగర్ ఏసీపీ ఆఫీసులో విధులు : 2024లో కానిస్టేబుల్ ఉద్యోగానికి ఎంపికైన సాయికుమార్ ప్రస్తుతం ఈ-కాప్స్ డ్యూటీ కోసం ఎల్బీనగర్ ఏసీపీ కార్యాలయానికి అటాచ్ చేశారు. ఎల్బీనగర్?కు సమీపంలోని కర్మన్‌ఘాట్‌లో స్నేహితులతో కలిసి ఉంటున్నారు. పోలీసులతో వాగ్వాదం : కానిస్టేబుల్ సాయికుమార్ మృతి వార్త విన్న బంధువులు, వివిధ సంఘాల నేతలు ఆందోళనకు దిగారు. ఆగ్రహంతో ఠాణాలోని ఫర్నిచర్, కంప్యూటర్, ప్రింటర్?లను వారు ధ్వంసం చేశారు. తమకు చూపించకుండానే మృతదేహాన్ని ఎందుకు తరలించారని బంధువుల ఆగ్రహం వ్యక్తం చేశారు. సాయికుమార్ ఆత్మహత్య చేసుకోలేదని బంధువులు చెబుతుండగా పోలీసులతో వాగ్వాదం చెలరేగింది. ఆత్మహత్య చేసుకుంటే రక్తపుమరకలు ఎందుకున్నాయని ప్రశిస్తున్నారు. దీంతో ఎల్బీనగర్ ఏసీపీ కార్యాలయం వద్ద ఉద్రిక్తత చోటు చేసుకుంది. ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్‌ను డీసీపీ అనురాధ పరిశీలించారు. పీఎస్ వద్ద భారీగా పోలీసులను మోహరించారు. మృతుడు సాయికుమార్‌ది రంగారెడ్డి జిల్లా మంచాల మండలం బండాలేమూరు గ్రామం. రెక్కల కష్టంతో చదివిస్తే ఉద్యోగం సాధించిన ఆనందం కొద్ది రోజుల్లోనే అడియాశలు అయిపోయాయని మృతుడి తల్లి విజయ, తండ్రి బోడియా ఆవేదన వ్యక్తం చేశారు. చనిపోవాల్సిన కష్టం ఎందుకొచ్చింది? ఎలాంటి ఇబ్బంది పెట్టి ఉంటారో అని బంధువులు ఆరోపిస్తున్నారు. సీఐ తన కొడుకుని చంపాడని తల్లి విజయ ఆరోపించింది. "నా కొడుకును టార్చర్? పెట్టారు. రాత్రి నాతో ఫోన్‌లో మాట్లాడాడు. నా కొడుకును ఎందుకు చంపేశారు. ఎందుకు చంపి ఉరి వేశారు. సీఐ సారే నా కొడుకును చంపేశాడు. ఆ రూంలో సీసీ కెమెరా ఎందుకు లేదు. ఆయన ఫోన్? ఎందుకు స్విచ్ ఆఫ్ చేశారు. మేం వచ్చే వరకు మాకు నా కొడుకును ఎందుకు చూపెట్టలేదు. మాకు న్యాయం చేయాలి" – విజయ, మృతుడి తల్లి




# నేత కార్మికుడు వెంకటేశం కుటుంబానికి కేటీఆర్ పరామర్శ



**సిరిసిల్ల:** సిరిసిల్లలో కాంగ్రెస్ నాయకుల చేతిలో హత్యకు గురైన నేత కార్మికుడు వెంగళ వెంకటేశం కుటుంబాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరామర్శించారు. వెంకటేశం మృతి పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన కేటీఆర్ ఆయన కుటుంబసభ్యులను ఓదార్చారు. పార్టీ తరపున అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీనిచ్చారు. ఈ సందర్భంగా వెంకటేశం కూతురు చదువుతున్న స్కూల్ ప్రిన్సిపాల్‌కు ఫోన్ చేసి.. మీ శాతవాహన స్కూల్‌లో వాళ్ల పాప ప్రసన్న ఐదో తరగతి చదువుతుంది. మొత్తం ఆ అమ్మాయికి 10వ తరగతి దాకా నేనే చదవిపిస్తా. ఒక రూపాయి కూడా మీరు తీసుకోవద్దు. మొత్తం నేను కడతానని చెప్పారు. రూ.3 లక్షలు పాప పేరు మీద ఫిక్స్ డిపాజిట్ చేయించిన. ఇంకేమైనా ఉంటే కూడా నేను సాయం చేస్తా.. మీరు భయపడొద్దు. పాప చదువు బాధ్యతతోపాటు వారికి ఇల్లు కట్టిస్తానని కేటీఆర్ హామీనిచ్చారు. వెంకటేశం మృతికి కారణమైన వారిని శిక్ష పడేంత వరకు వదిలిపెట్టనని కేటీఆర్ స్పష్టం చేశారు.

# బంజారాల సంస్కృతికి ప్రతీక 'తీజ్'



**రుద్రంగి(కరీంనగర్):** గిరిజన తండాల్లో సంస్కృతి, ఆచారాలకు అత్యంత ప్రాధాన్యమిస్తారు. సంప్రదాయబద్ధంగా నిర్వహించే పండుగల్లో తీజ్‌కు ప్రత్యేక స్థానం ఉంది. తీజ్‌ను కేవలం తండాల్లో పెళ్లి కాని గిరిజన యువతులు మాత్రమే నిర్వహిస్తుంటారు. తమ ఆచార, వ్యవహారాలకు అనుగుణంగా ఆషాఢం, శ్రావణమాసంలో తీజ్ పండుగను నిర్వహిస్తారు. ఆధునిక కాలంలో ఎన్నో మార్పులు వచ్చినప్పటికి గిరి జనులు తమ సంస్కృతీసంప్రదాయాలను కాపాడుకుంటూ వస్తున్నారు. యువతుల ప్రత్యేక పూజలుతండాలోని పెద్ద మనిషి సూచనల మేరకు పండుగ జరుపుకొనే రోజును యువతులందరు కలిసి నిర్ణయించుకుంటారు. యువతులు వారి సోదరులతో కలిసి అడవికి వెళ్లి పుట్టమన్ను సేకరిస్తారు. అల్లిన బుట్టలో పుట్ట మన్ను పోసి గోధుమ గింజలను వేస్తారు. ఇలా చేసిన బుట్టలను తండా పెద్ద మనిషి ఇంటి ఎదుట ఏర్పాటుచేసిన మంచెపై పెడుతారు. గోధుమ గింజలు ఉన్న వెదురు బుట్టలపైన మొలకలు వచ్చే వరకు తొమ్మిది రోజుల పాటు నీళ్లు పోస్తారు. తమ జీవితంలోకి మంచి భాగస్వామి రావాలని, తండాకు మంచి జరగాలని, అందరూ బాగుండాలనే ఉద్దేశంతో తొమ్మిది రోజులు ఉపవ్తరు. మ్మిదో రోజు గిరిజన ప్రత్యేక దుస్తులు, ఆభరణాలు ధరించి తండా పెద్ద ఇంటి వద్దకు చేరుకుంటారు. ఊరేగింపుగా వెళ్లి చెరువులు, వాగుల్లో గోదుమ మొలకలను నిమజ్జనం చేస్తారు. దీంతో పండగ ముగుస్తుంది

# ములుగు జిల్లా అభివృద్ధికి మరింత వేగం

- సీఎం పర్యటనను విజయవంతం చేయాలి
- 16వ తేదీన ములుగు జిల్లాకు సీఎం రేవంత్ రెడ్డి
- తాడ్వాయి సన్నాహక సమావేశంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పైడాకుల అశోక్ పిలుపు

**ఆదాబ్ సైబరాబాద్,ములుగు:** ములుగు జిల్లాలో ఈ నెల 16వ తేదీ ఆదివారం ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి పర్యటించనున్న నేపథ్యంలో సీఎం పర్యటనను విజయవంతం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సమిష్టిగా కదలాలని ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ పిలుపునిచ్చారు. తాడ్వాయి మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంకిడి నరసింహమూర్తి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండల ముఖ్య నాయకుల సన్నాహక సమావేశానికి పైడాకుల అశోక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం పర్యటన ఏర్పాట్లు, ప్రజల భాగస్వామ్యం, నాయకులు--కార్యకర్తల సమన్వయంపై ముఖ్య నాయకులతో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ములుగు జిల్లా పర్యటన ఎంతో ప్రతిష్టాత్మకమైనదని, పర్యటనను ఘనంగా విజయవంతం చేయడం కాంగ్రెస్ పార్టీ ప్రతి నాయకుడు, కార్యకర్త బాధ్యతగా భావించాలని అన్నారు. తాడ్వాయి మండలంలోని ప్రతి గ్రామం నుంచి ప్రజలు, నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ముఖ్యమంత్రి పర్యటనకు ఘన స్వాగతం పలకాలని కోరారు. మండలంలోని ప్రతి గ్రామంలో సమన్వయంతో పనిచేసి, ప్రజలను పర్యటనలో భాగస్వాములను చేయాలని నాయకులకు సూచించారు. సీఎం పర్యటన విజయవంతం ములుగు జిల్లా అభివృద్ధికి మరింత వేగం" అనే సంకల్పంతో కాంగ్రెస్ శ్రేణులంతా ఐక్యంగా ముందుకు సాగాలని పైడాకుల అశోక్ పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలని, నాయకులు, ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ రేగ కళ్యాణి, మండల ఇంచార్జి జగన్మోహన్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్రకోల్ల తిరుపతి, అధ్యక్షులు జాలపు అనంతరెడ్డి, మండల ఉపాధ్యక్షులు ఇప్ప నాగేశ్వర్ రావు, సహకార సంఘ అధ్యక్షులు పులి సంపత్, ముజాఫర్ తో పాటుగా మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్ర తినిధులు, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# నీట్ జేఈఈలకు తెలంగాణలో ఫ్రీ కోచింగ్

**హైదరాబాద్ :** ఇంటర్మీడియట్ పూర్తి చేసిన బీసీ విద్యార్థులు వైద్య, ఇంజినీరింగ్ ఎంట్రన్స్ టెస్ట్‌లలో ప్రతిభ కనబరిచి, ప్రముఖ ఇంజినీరింగ్ సంస్థలు, వైద్య కళాశాలల్లో సీట్లు సాధించేలా మహాత్మా జ్యోతిబా ఫులే తెలంగాణ బీసీ వెల్ఫేర్ గురుకుల విద్యాలయాలు చర్యలు చేపట్టాయి. నీట్?-యూజీ, జేఈఈ 2027కుగాను ఫ్రీ లాంగ్ టర్మ్, రెసిడెన్షియల్ ట్రైనింగ్‌ను అందిస్తున్నారు. ఇంటర్?లో ఉత్తీర్ణులు, నీట్, జేఈఈ -2026లో ప్రతిభ చూపించిన విద్యార్థులు శిక్షణకు అర్హులు. ఎంపిక విధానం : ఈ ఫ్రీ కోచింగ్‌కు అడ్మిషన్లు మెరిట్, సీట్ల లభ్యత ఆధారంగా కల్పిస్తారు. దరఖాస్తుల సంఖ్య ఆధారంగా నిర్వహించే స్క్రీనింగ్ పరీక్ష నిర్వహించే అవకాశం ఉంది. గ్రామీణ ప్రాంత విద్యార్థుల సంవత్సర ఆదాయం రూ.1.50 లక్షలు, పట్టణ ప్రాంతాలు రూ.2లక్షలు మించకూడదు. దీని ముఖ్య ఉద్దేశం నిజమైన పేద విద్యార్థులకు వారికి నాణ్యమైన మంచి ర్యాంకు తెప్పించేలా చేయడం. రెండు కేంద్రాల్లో : ఈ ఉచిత శిక్షణకు సంబంధించి ఆగస్టు 9న దరఖాస్తుల స్వీకరణ ప్రారంభమైంది. అర్హత ఉన్న విద్యార్థులు ఈనెల 16వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవచ్చు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బాలికలకు నీట్‌లో 100, జేఈఈలో 40 సీట్లు, బాలురకు నీట్?లో-50, జేఈఈ విభాగంలో 50 సీట్లు ఉన్నాయి. విద్యార్థినులకు సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్(సీవోఈ) నాగోల్‌లో, బాలురకు సీవోఈ కాలేజీ అబ్బుల్లాపూర్‌మెట్‌లో లాంగ్‌టర్మ్ శిక్షణను అందించనున్నారు. ఎలా దరఖాస్తు చేసుకోవాలి : ఉచిత శిక్షణ పొందాలనుకునే ఆసక్తి, అర్హులైన విద్యార్థులు వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని అధికారు లు కోరారు. ఇక్కడ ప్రవేశం పొందితే నిపుణ ులైన అధ్యాపకులచే భోధన ఉంటుంది. ఉచిత వసతితో పాటు స్టడీ మెటీరియల్?ను కూడా అందించనున్నారు. మంచి ర్యాంకు సాధించేందుకు విద్యార్థులకు తగు సూచనలు, సలహాలు ఇస్తారు. ప్రత్యేక ప్రణాళికతో తరగతులు, మాక్‌టెస్ట్‌లు, గ్రాండ్ టెస్ట్‌లను నిర్వహిస్తారు.' తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో బీసీ గురుకులాల సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు నీట్, జేఈఈలకు ఉచిత శిక్షణను అందించనున్నారు. దీని ద్వారా వైద్య, ఇంజినీరింగ్ సంస్థల్లో ప్రవేశాలు పొంది, ఆయా రంగాల్లో ఉన్నత స్థానాల్లో స్థిరపడేందుకు అవకాశం ఉంటుంది-జె.రాజేశం, బీసీ గురుకులాల ప్రాంతీయ సమన్వయ కర్త, మెదక్‌సద్వినియోగం చేసుకోండి : ప్రతిభ ఉండి పేదరికం కారణంగా నీట్?, జేఈఈ శిక్షణ తీసుకోలేకపోతున్న విద్యార్థులకు ఇది నిజంగా సువర్ణవకాశం. ఎలాంటి ఫీజు చెల్లించకుండానే నిపుణులైన అధ్యాపకుల నుంచి శిక్షణ పొందొచ్చు. తద్వారా మేటి ఇంజినీరింగ్ కళాశాలల్లో సీటు సాధించేందుకు అవకాశం ఉంటుంది. ఆగస్టు 16 వరకే దరఖాస్తుకు సమయం ఉన్నందువల్ల చివరి తేదీలోగా దరఖాస్తు చేసుకోవడం ఉత్తమం. ఈ అవకాశాన్ని వెనుకబడిన తరగతులకు చెందిన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరుతున్నారు.



# రాజీవ్ గాంధీ సద్భావన యాత్రతో ట్రాఫిక్ తిప్పలు



**నారాయణపేట:** రాజీవ్ గాంధీ సద్భావన యాత్ర నారాయణపేట జిల్లాకు చేరింది. కర్ణాటకలోని రాయచూర్ జిల్లా నుంచి కృష్ణ మండలం రోడ్డు మీదుగా మక్తల్ చేరుకుంది. ఈ యాత్రకు కాంగ్రెస్ పార్టీ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రశాంత్‌కుమార్‌రెడ్డి నేతృత్వంలో స్థానిక నాయకులు స్వాగతం పలికారు. మధ్యాహ్నం 12.40 గంటలకు మక్తల్ అంబేద్కర్ చౌరస్తాకు యాత్ర చేరుకుంది. మున్సిపల్ చైర్మన్, పలువురు కౌన్సిలర్లు ఏర్పాట్లు చేశారు. యాత్ర కారణంగా జాతీయ రహదారిపై () భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. దీంతో వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. బస్టాండ్‌తో పాటు పడమటి ఆంజనేయస్వామి ఆలయానికి వెళ్లే మార్గంలో పూర్తిగా ట్రాఫిక్ ఏర్పడింది. అసలే అమావాస్య కావడంతో మక్తల్ లో ప్రసిద్ధి గాంచిన శ్రీ పడమటి ఆంజనేయ స్వామి ఆలయానికి భక్తులు పెద్ద ఎత్తున వచ్చారు. భక్తులు సైతం ట్రాఫిక్‌లో చిక్కుకుని అవస్థలు పడ్డారు. సద్భావన యాత్రకు స్వాగతం పలికే కార్యక్రమం ప్రజలకు అసౌకర్యంగా మారడంపై పలువురు అసంతృప్తి వ్యక్తం చేశారు.

# వికారాబాద్‌లో రూ.27 లక్షల విలువైన గంజాయి పట్టివేత..



**వికారాబాద్:** తాండూరులో రైలులో గంజాయి తరలిస్తున్న ముగ్గురు నిందితులను అధికారులు అరెస్ట్ చేశారు. వారి నుంచి 52.88 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన గంజాయి విలువ సుమారు రూ.27 లక్షలు ఉంటుందని అధికారులు అంచనా వేశారు. పక్కా సమాచారంతో దాడులుఒడిశా నుంచి మహారాష్ట్రకు గంజాయిని అక్రమంగా తరలిస్తున్నారన్న సమాచారంతో ఎక్సైజ్ అధికారులు తాండూరులో తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో రైలులో గంజాయిని తీసుకొచ్చిన ముగ్గురు వ్యక్తులను గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. నిందితులు ఒడిశా నుంచి గంజాయిని తీసుకొచ్చి తాండూరులో రైలు దిగి, అక్కడి నుంచి మహారాష్ట్రకు తరలించేందుకు ఎదురుచూస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున నిందితులు ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున ఒప్పందం చేసుకున్నట్లు ఎక్సైజ్ అధికారులు వెల్లడించారు. బ్రీఫ్‌కేసుల్లో గంజాయి ప్యాకెట్లను పెట్టుకుని తరలిస్తున్న సమయంలో అధికారులు వారిని పట్టుకున్నట్లు తెలిపారు. ఈ కేసులో ఒడిశాకు చెందిన మధు ప్రధాన్ (34), సింబా సాహక్ (22), నీల్ మండల్ (22)లను అధికారులు అరెస్ట్ చేశారు. గంజాయి అక్రమ రవాణా వెనుక మరెవరైనా ఉన్నారా? అనే కోణాల్లో ఎక్సైజ్

# ఎస్ఐఆర్ ధ్రువీకరణపత్రంగా ఫ్యామిలీ రిజిస్టర్ సర్టిఫికెట్ చెల్లదు

**హైదరాబాద్ :** ఎస్ఐఆర్‌లో ఓటరు అర్హత ధ్రువీకరణ కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న ఫ్యామిలీ రిజిస్టర్ సర్టిఫికెట్ చెల్లదని కేంద్ర ఎన్నికల కమి షన్ స్పష్టం చేసింది. ఫ్యామిలీ రిజిస్టర్ సర్టిఫికెట్ కేవలం రేషన్‌కార్డుకు సమానమైన డాక్యుమెంట్ మాత్రమేనని సీఈసీ తెలిపింది. సుప్రీంకోర్టు ఆమోదించిన 12 డాక్యుమెంట్లలో రేషన్‌కార్డు లేనందున దాని ఆధారంగా ఇచ్చే ఎఫ్ఆర్‌సీని పరిగణనలోకి తీసుకోలేమని తేల్చి చెప్పింది. అవసరమైతే ఉమ్మడి రాష్ట్రంలో ఇచ్చిన మెమో నిబంధనల మేరకు జారీ చేసిన ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ సమర్పించవచ్చునని సూచించింది. జీవో 172 జారీ : ఈ నెల 17న ముసాయిదా జాబితా ప్రచురించిన తర్వాత తెలంగాణ రాష్ట్రంలో సుమారు కోటి మందికి ఎన్నికల కమిషన్ నోటీసులు ఇచ్చే అవకాశం కనిపిస్తోంది. ఈసీ నోటీసులు అందుకున్న ఓటర్లు తమ ఓటు అర్హతను ధ్రువీకరించుకునేందుకు 12 పత్రాల్లో ఒకటి సమర్పించాల్సి ఉంటుంది. ఆ పన్నెండు డాక్యుమెంట్లలో రాష్ట్ర ప్రభుత్వాలు జారీ చేసే ఫ్యామిలీ రిజిస్టర్ సర్టిఫికెట్ కూడా ఒకటని నోటిఫికేషన్‌లో సీఈసీ తెలిపింది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో కూడా ఫ్యామిలీ రిజిస్టర్ సర్టిఫికెట్ ఇవ్వాలని ఇటీవల నిర్ణయించిన ప్రభుత్వం గత నెల 25న జీవో 172 జారీ చేసింది. రేషన్ కార్డుల్లోని డేటా ఆధారంగా ఫ్యామిలీ రిజిస్టర్ సర్టిఫికెట్లు ఇవ్వాలని తహశీల్దార్లను ప్రభుత్వం ఆదేశించిం ది. కేంద్ర ఎన్నికల కమిషన్ స్పష్టత : రాష్ట్ర ప్రభుత్వం జారీ చేస్తున్న ఫ్యామిలీ రిజిస్టర్ సర్టిఫికెట్లు ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా పరిగణనలోకి తీసుకోవడంపై స్పష్టత ఇవ్వాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి గత నెల 31, ఈ నెల 10వ తేదీల్లో కేంద్ర ఎన్నికల కమిషన్‌కు లేఖలు రాశారు.



EDITOR PRINTER AND PUBLISHER OWNED BY BILLALPURSARA SHIVA KUMAR, PRINTING AT RIYAZ PRINTING PRESS, S NO 22-8-161, BEHIND NAYAAB HOTEL, CHATTA BAZAR, HYDERABAD, TELANGANA - 500002 AND PUBLISHED FROM H.NO: 2-1-602, TARAKARAMA NAGAR, YELLAMMABANDA, KUKATPALLY, MEDCHEL- MALKAJGIRI DIST, TELANGANA-500 072. PRGI: TGTEL/26/A4985. PHONE NO: +91 8686861338, +91 81215 50907 EMAIL : shivakumarlal@gmail.com

గురువారం, ఆగస్టు 13, 2026
TGTEL/26/A4985
ఆదాబ్ సైబరాబాద్
ADAAB CYBERABAD



## వేంకటేశ్వర స్వామిని అవమానించిన వారిపై క్రిమినల్ కేసులు



**నెల్లూరు, ఆగస్టు 12:** కలియుగ ప్రత్యక్షదైవం వేంకటేశ్వర స్వామిని వైసీపీ నేతలు.. వీధి నాటకాల్లో రాజకీయాలకు వాడుకుంటున్నారని టీటీడీ బోర్డు మెంబర్ భానుప్రకాశ్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డికి బుద్ధుందా అంటూ ఫైర్ అయ్యారు. వేంకటేశ్వర స్వామిని అవమానిం చిన వారిపై క్రిమినల్ కేసులు పెడతామని హెచ్చరించారు. స్వామి వారి అలిపిరి పాదాల వద్దకి వచ్చి చంద్రశేఖర్ రెడ్డి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి.. 2019 నుంచి 2024 వరకు స్వామి వద్ద చేయకూడని తప్పులు చేశారని భానుప్రకాశ్ విమర్శించారు. రాష్ట్రాన్ని వికసిత ఆంధ్రప్రదేశ్‌గా చేయాలని కూటమి ప్రభుత్వం చూస్తోందన్నారు. డీఎస్సీలో ఎటువంటి అవకతవకలు జరగలేదని స్పష్టం చేశారు. డీఎస్సీ పేరు మీద డర్టీ పాలిటిక్స్ చేస్తున్నారని మండిపడ్డారు. డీఎస్సీ జరగకూడదంటూ దుర్మార్గపు ఆలోచనతో 32 కేసులు వేశారని వైసీపీ నేతలపై భానుప్రకాశ్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

## ఎగువ నుంచి ఆగిన వరద - తుంగభద్ర జలాశయానికి తగ్గుతున్న ఇన్ ఫ్లో

**తుంగభద్ర :** తుంగభద్ర జలాశయానికి వరద ప్రవాహం తగ్గుముఖం పట్టిందని టీబీ డ్యాం బోర్డు అధికారులు తెలిపారు. బుధవారం ఉదయం 8 గంటల సమయానికి 34,051 క్యూసెక్కుల ఇన్ ఫ్లో కొనసాగింది. ప్రస్తుతం డ్యాంలో 1,627. 61 అడుగులకుగాను 85.36 టీఎంసీల నీటి నిల్వ ఉందన్నారు. వివిధ కాల్వలకు 1,680 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ఎగువన వర్షాలు తగ్గడంతో వరద ప్రవాహం తగ్గిందని అధికారులు పేర్కొన్నారు.గడిచిన 24 గంటల్లో సుమారు పదివేల క్యూసెక్కుల నీటి ప్రవాహం ఎగువ నుంచి ఆగిపోయినట్లు సంబంధిత అధికారులు తెలుపుతున్నారు. ప్రస్తుతం 31వేల 431 క్యూసెక్కులు మాత్రమే ఎగువ నుంచి జలాశయంలోకి ప్రవాహం వస్తోంది. తక్కువగా



వస్తున్న ప్రవాహంతో జలాశయంలోకి నెమ్మదిగా నీరు చేరుతోంది. జలాశయం గరిష్ట నీటి నిల్వ 105.78 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 85.35 టీఎంసీల నిల్వ ఉంది. జలాశయం గరిష్ట నీటి మట్టం 1633 అడుగులు కాగా, ప్రస్తుతం 1627.61 అడుగుల నీరు జలాశయానికి చేరింది. వర్షాలు తగ్గుముఖం: తుంగభద్ర జలాశయం ఎగువన ఉన్న తుంగ ప్రాజెక్టు నుంచి 1900 క్యూసెక్కులు ఔట్? ఫ్లోగా వరద టీబీ డ్యాంకు చేరుతోంది. భద్ర నదిపై ఉన్న ప్రాజక్టు నిల్వ సామర్థ్యం 71 టీఎంసీలు కాగా, ఇప్పటి వరకు 54 టీఎంసీల నీరు చేరింది. భద్ర ప్రాజక్టులోకి గరిష్ట స్థాయిలో నీరు చేరితే, అదనంగా వచ్చిన నీటిని గేట్ల ద్వారా ఔట్ ఫ్లో గా తుంగభద్ర జలాశయంలోకి విడుదల చేయనున్నారు. రానున్న వారం రోజుల్లో కర్ణాటక రాష్ట్రంలో వర్షాలు మరింత తగ్గుముఖం పట్టే అవకాశం ఉన్నందున, టీబీ డ్యాంకు ఇన్ ఫ్లో మరింత తగ్గతుందని జలాశయం ఇంజనీర్లు అంచనా వేస్తున్నారు.ఆ జిల్లాలకు వర్షసూచన: ఇదిలా ఉండగా మరోవైపు ఉపరితల ఆవర్తన ప్రభావ ంతో బుధవారం వాయవ్య బంగాళాఖాతం, దాని పరిసర ప్రాంతాల్లో అల్పపీడనం ఏర్పడే అవకాశముందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, పోలవరం జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని తెలిపింది. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి, కోనసీమ, నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశముందని పేర్కొంది.

## పుట్లగట్లగూడెం గ్రీన్‌ఫీల్డ్ హైవేపై ప్రమాదం - 30 మందికి గాయాలు

**ఏలూరు జిల్లా :** మరొక రెండు గంటల్లో వారంతా గమ్యస్థానాలకు చేరుకునేవారు. కానీ తెల్లవారుజామున వారు ప్రయాణిస్తున్న బస్సులో ఒక్కసారిగా కుదుపు. నిద్రమత్తులో ఏం జరుగుతుందో తెలుసుకోని పరిస్థితి. ఒంటి నిండా గాయాలు, రక్తం కారుతున్న శరీరాలతో ఆర్తనాదాలు మిన్నంటాయి. ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం మండలంలో తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో దాదాపు 30 మంది ప్రయాణికులు గాయపడ్డారు.కాపాడండంటూ ఆర్తనాదాలు : గ్రీన్ ఫీల్డ్ హైవేపై వేగంగా వెళుతున్న బస్సు. అంతలోనే భారీ కుదుపు. కళ్లు తెరచి చూస్తే ఏం అర్థం కాని పరిస్థితి. బస్సు?లో ఉన్న ప్రయాణికులందరూ తమను కాపాడాలంటూ ఆర్తనాదాలు చేశారు. చిన్నా పెద్ద అనే తేడా లేకుండా ప్రయాణికుల ఒంటిపై గాయాలయ్యాయి. ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం మండలం పుట్లగట్లగూడెం వద్ద గ్రీన్ ఫీల్డ్



హైవేపై తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో దాదాపు 30 మంది ప్రయాణికులు గాయపడ్డారు. జాతీయ రహదారిపై ఆగి ఉన్న ధాన్యం లోడు లారీని ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు బలంగా ఢీకొట్టింది. దీంతో బస్సు ముందు భాగం పూర్తిగా ధ్వంసం అయింది.బస్సులో 35 మంది ప్రయాణికులు : హైదరాబాద్? నుంచి కాకినాడకు సుమారు 35 మంది ప్రయాణికులతో ఇంటర్?సిటీ స్మార్ట్ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు మంగళవారం రాత్రి బయల ుదేరింది. గ్రీన్ ఫీల్డ్ హైవే మీదుగా కాకినాడ వెళుతుండగా జంగారెడ్డిగూడెం మండలం పుట్ల గట్లగూడెం గ్రామ శివారు వద్దకు వచ్చేసరికి ఈ ప్రమాదం చోటు చేసుకుంది. బస్సు వేగంగా లారీని ఢీ కొట్టడంతో బస్సులో ఉన్న వారంతా చెల్లాచెదురుగా ఒకరిపై ఒకరు పడిపోయారు. జంగారెడ్డిగూడెం ప్రాంతీయ ఆసుపత్రికి : బస్సు నడుపుతున్న డ్రైవర్ బస్సు ముందు భాగంలో ఇరుక్కుపోయాడు. వివిధ పనుల కోసం హైవే మీదుగా ఇతర ప్రాంతాలకు వెళుతున్న స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు. పోలీసులు ఎంతో కష్టంతో బస్సు క్యాబిన్?లో చిక్కుకున్న డ్రైవర్?ను బయటకు తీశారు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులను అంబులెన్స్?లలో జంగారెడ్డిగూడెం ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు.హైదరాబాద్? నుంచి కాకినాడకు బయలుదేరిన ఇంటర్?సిటీ స్మార్ట్ బస్సు ం మండలం పుట్లగట్లగూడెం వద్ద గ్రీన్ ఫీల్డ్ హైవేపై? లారీని ఢీ కొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది. బస్? డ్రైవర్? ఆగి ఉన్న లారీని ఢీ కొట్టాడో లేక ప్రయాణిస్తున్న లారీని ఢీకొన్నాడో తెలియదు. - వెంకటేశ్?, ప్రమాదంలో గాయపడిన వ్యక్తిఈ ప్రమాదంలో ఆరుగురు ప్రయాణికులకు తీవ్ర గాయాలు కాగా మిగతా వారికి స్వల్ప గాయాలైనట్లు ఆసుపత్రి సూపరింటెండెంట్ తెలిపారు. తీవ్రంగా గాయపడిన వారిని మెరుగైన చికిత్స నిమిత్తం స్థానిక ప్రైవేటు ఆసుపత్రులకు తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ధైర్యం ఉంటే జగన్ అసెంబ్లీకి రావాలి



**అమరావతి, ఆగస్టు 12 :** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఆంధ్రప్రదేశ్ హోం మంత్రి వంగలపూడి అనిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ధైర్యం ఉంటే జగన్ అసెంబ్లీకి రావాలని సవాల్ చేశారు. రోడ్లపై తిరగుతూ తమ ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రజా సమస్యలపై చర్చించడానికి అసెంబ్లీ కంటే పెద్ద వేదిక జగన్‌కు ఏదైనా ఉందా.. అని ప్రశ్నించారు. జగన్ ఇప్పటికైనా రాజకీయాలు పక్కనపెట్టి అసెంబ్లీకి వచ్చి చర్చించాలని పేర్కొన్నారు. ఈరోజు (బుధవారం) మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మీడియాతో హోం మంత్రి అనిత మాట్లాడారు. గెలిచిన 11 మంది ఎమ్మెల్యేలకు అసెంబ్లీలో మాట్లాడే అవకాశం కూడా జగన్ ఎందుకు ఇవ్వట్లేదని నిలదీశారు. ఎమ్మెల్యేల హక్కులను జగన్ కాలరాస్తున్నారని ఆగ్రహిం చారు. డీఎస్సీలో అక్రమాలం టూ వైసీపీ నేతలు చేస్తున్న ఆరోపణలు పూర్తిగా నిరాధారమని పేర్కొన్నారు.ఐదేళ్లలో ఒక్క డీఎస్సీ నిర్వహించ లేని జగన్‌కు.. డీఎస్సీ అక్రమాల గురించి మాట్లాడే హక్కు లేదని అనిత అన్నారు. కూట మి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 150 రోజుల్లోనే డీఎస్సీపై తొలి సంతకం చేసిందని తెలిపారు. సుమారు 16 వేల మందికి టీచర్ ఉద్యోగాలు ఇచ్చిన ఘనత కూటమి ప్రభుత్వా నిదేనని వాఖ్యానించారు. డీఎస్సీ అభ్యర్థుల కష్టాన్ని అవమానించేలా వైసీపీ నేతలు ఆరోప ణలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఐదేళ్లు కష్టపడి ఉద్యోగాలు సాధించిన అభ్య ర్థుల మనోభావాలను దెబ్బతీయొద్దని హితవు పలికారు. డీఎస్సీపై వచ్చిన ప్రతి ఆరోపణకు అధికారులు ఆధారాలతో సమాధానం ఇచ్చారని అన్నారు.

## ఈసారి కూడా అసెంబ్లీకి వైసీపీ డుమ్మా..



**అమరావతి:** అసెంబ్లీ సమావేశాలకు ఈసారి కూడా హాజరుకాకూడదని వైసీపీ నిర్ణయం తీసుకుంది. అయితే శాసనమండలి సమావేశాలకు మాత్రం హాజరు కావాలని నిర్ణయించింది. వైసీపీ శాసనసభాపక్ష సమావేశంలో శాసనమండలి డిప్యూటీ చైర్మన్‌గా తూమాటి మాధవరావును ఎంపిక చేసినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి.అసెంబ్లీలో వైసీపీకి తగిన ప్రతిపక్ష హోదా ఇవ్వకపోవడంపై ఆ పార్టీ మొదటి నుంచి అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. ఈ అంశంపై వైసీపీ సీనియర్ నేత బొత్స సత్యనారాయణ మరోసారి స్పందించారు. అసెంబ్లీలో ప్రస్తుతం రెండు పక్షాలే ఉన్నాయని, మూడో పక్షం లేదని ఆయన వ్యాఖ్యానించారు. వైసీపీకి ప్రతిపక్ష హోదా ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు.

## అర్హులైన నిరుపేదలందరికీ ఇళ్లపట్టాల పంపిణీ

**నంద్యాల జిల్లా, ఆగస్టు 12 :** బనగానపల్లెలో అర్హులైన నిరుపేదలందరికీ ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తామని ఆంధ్రప్రదేశ్ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ( వ్యాఖ్యానించారు. సొంత ఇళ్ల పట్టాలు బనగానపల్లె ప్రజల చిరకాల వాంఛ అని పేర్కొన్నారు. అర్హులైన నిరుపేదలందరికీ కూటమి ప్రభుత్వంలో ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తామని.. గత ఎన్నికల్లో హామీ ఇచ్చామని తెలిపారు. (బుధవారం) నంద్యాల జిల్లాలోని బనగానపల్లెలో మంత్రి జనార్దన్ రెడ్డి పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు.అర్జీలు తీసుకుని మోసం చేశారు..వైసీపీ హయాంలో మూడు వేల మందికి పైగా పట్టాలు ఇస్తామని అర్జీలు తీసుకుని మోసం చేశారని మంత్రి విమర్శించారు. సహజంగా ఇళ్ల పట్టాల పంపిణీలో స్థానికులకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని ఆదేశించారు. జగన్ హయాంలో డబ్బులకు ఆశపడి స్థానికేతరులకు ఇళ్ల పట్టాలు



ఇచ్చేందుకు ప్రయత్నించారని ఆరోపించారు. నాటి ఇళ్ల పట్టాల జాబితాపై విచారణ చేపట్టి అనర్హులను గుర్తించామని చెప్పుకొచ్చారు. దాదాపు 1800 మంది స్థానికేతరులు ఉన్నట్లు అధికారులు గుర్తించారని తెలిపారు. కాబట్టి మళ్లీ నూతనంగా ఇళ్ల పట్టాల కోసం దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం వచ్చిందని పేర్కొన్నారు.ఇళ్ల పట్టాల కోసం దరఖాస్తు చేసుకోవాలి.నేడు అర్హులైన ప్రతి ఒక్కరూ ఇళ్ల పట్టాల కోసం దరఖాస్తు చేసుకోవాలని మంత్రి కోరారు. ఆరు దశల వెరిఫికేషన్ పూర్తి చేసి, ప్రభుత్వ నిబంధనల మేరకు, ఇళ్లపట్టాలు పంపిణీ చేస్తామని స్పష్టం చేశారు. ఇళ్ల పట్టాలు ఇప్పిస్తామని, ఎవరైనా దళారులు డబ్బులు అడిగితే ఇవ్వవద్దని విజ్ఞప్తి చేశారు. గతంలో డబ్బులు తీసుకుని పట్టాలిప్పిస్తామన్న సంఘటనలు ఉన్న క్రమంలో ప్రజలను అప్రమత్తం చేశామని అన్నారు. ఇళ్ల పట్టాల పంపిణీలో ఎవరి పైరవీలు పని చేయవని స్పష్టం చేశారు. అర్హతను ప్రాతిపదిక తీసుకుని పట్టాల పంపిణీ ప్రక్రియ అమలు చేస్తామని తెలిపారు. వపట్టాల పంపిణీలో ఎవరి పైరవీలు పని చ్చే రెండు నెలల్లో అంటే.. అక్టోబర్ 12వ తేదీ లోపు రిజిస్టర్ అయిన అర్హులకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తామని మంత్రి జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు.

## గ్రూప్-1 నిర్వహణలో అక్రమాలు.. వైసీపీని నిలదీయాల్సిందేనన్న సీఎం చంద్రబాబు

**అమరావతి, ఆగస్టు 12:** అందుబాటులో ఉన్న మంత్రులతో సీఎం చంద్రబాబు నాయుడు లంచ్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా గత వైసీపీ ప్రభుత్వ హయాంలో నిర్వహించిన గ్రూప్ -1 పరీక్షల్లో ఘోర తప్పిదాలు జరిగాయని సీఎం అన్నారు. ఇటీవల కాలంలో ఇంత అన్యాయంగా జవాబుపత్రాల ముల్యాం కనం జరగలేదని.. మూడు సార్లు పేపర్లు దిద్దించడం ఏమిటని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. గ్రూప్ 1 పరీక్ష మూల్యాంకనంలో అక్రమాలకు సంబంధించి నివేదికను హైకోర్టుకు సిట్ సమర్పించిందని. దీనిపై వైసీపీని నిలదీయాల్సిందే అని మంత్రులకు తెలియజేశారు.మంత్రులు అందరూ సిట్ రిపోర్ట్‌పై పూర్తి స్థాయిలో అధ్యయనం చేయాలని సీఎం దిశానిర్దేశం చేశారు. వైసీపీ నిర్వాకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని... వాటిపై అసెంబ్లీలో కూడా చర్చిద్దామన్నారు. కూటమి ప్రభుత్వం. డీఎస్సీలో ఎటువంటి తప్పులూ చేయలేదని. అంతా పారదర్శకంగా జరిగిందని తెలిపారు. డీఎస్సీపై వైసీపీ శాసనమండలిలో లేవనెత్తితే ధీటుగా సమాధానం చెబుదామన్నారు. ఈ అంశంపై చర్చించేందుకు కూడా




సిద్ధంగా ఉండాలని, ఆధారాలతో సహా నిరూపిద్దామని మంత్రులకు సూచించారు. తప్పు చేయనప్పుడు ఎవరికీ భయపడాల్సిన అవసరం లేదని సీఎం అన్నారు. అగ్రెసీవ్‌గా ముందుకు వెళదామని... వైసీపీ నేతలను అసెంబ్లీకి రమ్మని సవాల్ చేయాలన్నారు. అసెంబ్లీకి రాకుండా బయట డ్రామాలు చేస్తే ప్రజలు నమ్మరని చెప్పుకొచ్చారు. రాని, అర్హత లేని ప్రతిపక్ష హోదాను ఎవరిస్తారని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.గత వైసీపీ ప్రభుత్వ హయాంలో నిర్వహించిన గ్రూప్ -1 పరీక్షల్లో ఘోర తప్పిదాలు జరిగాయని సీఎం చంద్రబాబు అన్నారు. ఇటీవల కాలంలో ఇంత అన్యాయంగా జవాబుపత్రాల ముల్యాంకనం జరగలేదని.. మూడు సార్లు పేపర్లు దిద్దించడం ఏమిటని ఆశ్చర్యం వ్యక్తం చేశారు.గతంలో.. వైసీపీ అధికారంలో ఉండగా... 23 మంది ఉంటే నలుగురిని లాగేస్తే ప్రతిపక్షహోదా టీడీపీకి పోతుందప్రజలు నమ్మరని చెప్పుకొచ్చారు. రాని, అర్హత ని జగన్ చెప్పారని.. ఇప్పుడు ఆ మాటలను మరిచిపోయారని మంత్రులు తెలిపారు. సోషల్ మీడియాలో ఆనాటి జగన్ మాటలు నేటికీ తిరుగుతున్నాయని గుర్తుచేశారు. వైసీపీ హయాంలో జరిగిన గ్రూప్ -1 అక్రమాలపై శాసనమండలిలో దుమ్ముదులుపుతామని మంత్రులు అన్నారు. ఈ సందర్భంగా సిట్ నివేదికను తెలుగులోకి అనువదించి మరీ మంత్రులకు సీఎంవో అధికారులు వివరించారు.

## రక్షిత అడవులు.. ఏనుగులకు సురక్షిత ఆవాసాలే లక్ష్యం

**అమరావతి, ఆగస్టు 12:** ఏనుగుల సంరక్షణకు కట్టుబడి ఉన్నామని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ప్రపంచ ఏనుగుల దినోత్సవం సందర్భంగా సోషల్ మీడియా ఎక్స్ వేదికగా పవన్ స్పందిస్తూ.. ఏనుగుల ఆవాసాలు, కారిడార్ల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. ఏనుగు కేవలం అడవిలో జీవి మాత్రమే కాదని, పర్యావరణ సమతులత్యకు ప్రతీక అన్నారు. భారతదేశ వారసత్వంలో ఏనుగ ులు అంతర్భాగమని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో కుంకీ ఏనుగులు, చొరవతో వన్యప్రాణుల రక్షణను మరింత సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్తామని పవన్ వెల్లడించారు. శిక్షణ పొందిన సిబ్బంది, రెస్క్యూ మౌలిక వసతులు, సాంకేతికతతో వేగవంతంగా స్పందించే వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. సురక్షిత సమాజాలు, రక్షిత అడవులు, ఏనుగులకు సురక్షిత ఆవాసాలే లక్ష్యమని స్పష్టం చేశారు. 'ఏనుగులను కాపాడాలి.. అడవులను రక్షించాలి.. భవిష్యత్తును భద్రపరచాలి' అంటూ ఎక్స్‌లో పవన్ కల్యాణ్ పోస్ట్ చేశారు.

